నవ దినపత్రిక
# సూర్య
www.suryaa.com
సోమవారం 20 , నవంబర్ 2023






# రాజకీయ చాణిక్యుడు వనమా

-గిరిజనేతరులకుపోడుపట్టాలిస్తాం
-అంబ సత్రం భూముల సమస్య పరిష్కరిస్తాం
-1/70 సమస్య పరిష్కారానికి ఏదో ఒక దారి వెతుకుతాం
-సింగరేణిని మోడీ మింగేయాలని చూస్తున్నారు
-రాహుల్ గాంధీ,కాంగ్రెస్ ఎంపీలు సింగరేణి కోసం ఏనాడు మాట్లాడడు
-సింగరేణి కార్మికులకు 711 కోట్ల బోనస్ ఇచ్చిన ఘనత కేసీఆర్ ది
-రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే బి ఆర్ ఎస్ ను గెలిపించండి
-కొత్తగూడెం రోడ్ షోలో మంత్రి కేటీఆర్



2 లో..



కొత్తగూడెం ,సూర్య (మేజర్ న్యూస్ )- రాజకీయ చాణిక్యుడు వనమా వెంకటేశ్వరరావు ఈ వయసులో కూడా నియోజకవర్గ అభివృద్ధి తో పాటు నియోజకవర్గ ప్రజల సంక్షేమంపైనే ఆయన తపన అని అటువంటి పెద్దాయనను గెలిపించి అసెంబ్లీకి పంపించాలని కోరారు బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్. కొత్తగూడెం బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు గెలుపును కాంక్షిస్తూ కేటీఆర్ ఆదివారం కొత్తగూడెం రోడ్ షో కార్యక్రమంలో పాల్గొన్నారు.

## హరిప్రియ విజయం ఖాయ మైపోయింది

- అశేష జన సందోహమే ఇందుకు సాక్ష్యం
-ఇల్లందు అభివృద్ధికి ఆమె ఎంతో కృషి చేశారు
- ప్రజల గుండెల్లో కేసీఆర్ చిరస్థాయిగా నిలిచిపోతారు
- రోడ్ షోలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు





2 లో..



ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)- ఈ జనసందోహాన్ని చూస్తుంటే సోదరి హరిప్రియ హార్సింగ్ నాయక్ విజయం ఖాయం అయిపోయిందని భారత రాష్ట్ర సమితి(బి ఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. ఆదివారం నాడు స్థానిక జగదాంబ సెంటర్లో జరిగిన రోడ్ షో లో ఆయన మాట్లాడారు. ఏ ప్రభుత్వం లోనైనా తెలిసో తెలియకో కొన్ని పొరపాట్లు జరుగుతూనే ఉంటాయని, వాటిని భూతద్దంలో చూసి కొందరు ప్రజలను తప్పుతో పాటిస్తున్నారని విమర్శించారు.

## భద్రాచలం ఎమ్మెల్యే అభ్యర్థి వెంకటరావుని గెలిపించండి



6 లో..

- భద్రాచలం నియోజకవర్గం చేసే బాధ్యత నాదే..
- రాష్ట్ర మంత్రి కల్వకుంట్ల తారక రామారావు...

## జనమంతా జలగం వైపే చూపు



6 లో..

## కాంగ్రెస్‌ని గెలిపించండి అండగా ఉంటా

- కూనంనేని సాంబశివరావు.
- నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి తప్ప నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యం.
- జగన్నాధపురంలో కూనంనేని ఎన్నికల ప్రచారం.



2 లో..

పాల్వంచ (రూరల్), సూర్య (మేజర్న్యూస్) - తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి తప్ప నియోజకవర్గంలో అభివృద్ధి గత పది ఏళ్ల నుంచి కుంటుపడిందని కాంగ్రెస్, సిపిఎం, టిడిపి, తెలంగాణ జన సమితి, సిపిఐ ఎంఎల్ (ప్రజాపంద) బలపరిచిన కొత్తగూడెం నియోజకవర్గ సిపిఐ ఎమ్మెల్యే అభ్యర్థి లికూనంనేని సాంబశివరావులి అన్నారు.

# రాజకీయ చాణిక్యుడు వనమా











ఈ సందర్భంగా సూపర్ బజార్ సెంటర్లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో కొత్తగూడానికే కీలక పాత్ర అని అందుకే తనకు కొత్తగూడెం పై ఎంతగానో ప్రేమ ఉంది అన్నారు. అదే స్ఫూర్తితో ఉద్యమంల ఉవ్వెత్తున ఎగిసిపడుతూ ఈనెల 30న జరగనున్న ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటేసి వనమాను అసెంబ్లీకి పంపించాలని కోరారు. కొత్తగూడెం నియోజకవర్గ వ్యాప్తంగా కొన్ని సమస్యలు పరిష్కారం కావాల్సి ఉందని ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు కేటీఆర్. గిరిజనేతరులకు సైతం ఎన్నికల అవగానే ఓటు పట్టాలు ఇస్తామని, అభసత్రం భూముల సమస్యలను పరిష్కరిస్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. అదేవిధంగా 1/70 యాక్ట్ సమస్య పరిష్కారానికి కూడా ఏదో ఒక పరిష్కారాన్ని వెతుకుతామన్నారు. సింగరేణి సంస్థను ప్రధాని నరేంద్ర మోడీ మింగేయాలని చూస్తున్నారని, సంస్థను ప్రైవేటుపరం చేసేందుకు శతవిధాల ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. సింగరేణిని కార్పొరేట్ సంస్థలకు అప్పగించేందుకు కుట్ర చేస్తున్నప్పటికీ పార్లమెంట్ లో రాహుల్ గాంధీతో పాటు కాంగ్రెస్ ఎంపీలు ఎవరు నోరు మెదపడం లేదని అన్నారు. అటువంటి బిజెపి కాంగ్రెస్ లకు ఓటేస్తే సింగరేణి నిర్వీర్యం చేస్తారని విషయాన్ని సింగరేణి కార్మికులతో పాటు కార్మిక కుటుంబాలు గుర్తించాలన్నారు. సంస్థ అభివృద్ధికి ఆకరిస్తున్న ఏకైక వ్యక్తి ముఖ్యమంత్రి కేసీఆర్ అని కెసిఆర్ తోనే సంస్థ మనుగడ అని ఉన్నారు. సింగరేణి కార్మికులకు711 కోట్ల రూపాయలను దసరా, దీపావళి బోనస్ గా ఇవ్వడంతో పాటు లాబాల్లో 34% వాటా ఇచ్చిన ఘనత కేసిఆర్ కే దక్కుతుందన్నారు. ప్రతి విషయాన్ని కూడా క్షుణ్ణంగా పరిశీలించి సంస్థ మనుగడ కోసం కొత్తగూడెంలో కారును గెలిపించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాకముందు,తెలంగాణ వచ్చాక కేసీఆర్ పాలనలో రాష్ట్ర అభివృద్ధి ఏ విధంగా జరుగుతుందో ప్రజలందరికీ తెలుసునని ఓట్లను నోట్లతో కొనుగోలు చేసేందుకు కార్పొరేట్ శక్తులు డబ్బుల మూటలతో వస్తున్నారని వారి మాయమాటల్లో పడద్దని ఓటర్లకు సూచించారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో చైతన్యంతో పాటు తెగ చూపాలని కల్లబొల్లి మాటలు చెప్పే వారి వలలో పడకుండా కార్పొరేట్ శక్తులను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. కెసిఆర్ పాలనలో కరెంటు సమస్య లేదని తాగునీటికి ఎక్కడ ఇబ్బంది రాలేదని, సాగునీటి సమస్యను పరిష్కరించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలను ఇంటింటికి అమలు చేస్తున్న ఘనత కెసిఆర్ ది అన్నారు.మూడోసారి తెలంగాణ ప్రభుత్వం ఏర్పడగానే రాష్ట్రంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు రు.3000 రూపాయలను అందిస్తామన్నారు. రు.400 ఉన్న గ్యాస్ ధరను మోడీ 1200 పెంచాడని రు.800లను కెసిఆర్ భరించి రు.400లకే గ్యాస్ నందిస్తామన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్న సి ఆర్ తోనే రాష్ట్ర మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. దళిత బంధు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, బిసి బందు కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలు అన్ని చాగాలంటే రాష్ట్రంలో కేసీఆర్ తో పాటు గూడెంలో వనమాను గెలిపించాలని పిలుపునిచ్చారు. కేటీఆర్ రాకను పురస్కరించుకొని నియోజకవర్గ నలుమూలల నుంచి వేలాదిమంది గులాబీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. వాయిద్యాలు గిరిజన నృత్యాలు టపాసులు పేలుస్తూ కేటీఆర్ కు ఘన స్వాగతం పలికారు. భారీ క్రేన్ ద్వారా టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ప్రజలు కేటీఆర్ కు గజమాలవేసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బి ఆర్ ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు తో పాటు ఎంపీలు నామ నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు ఎడవల్లి కృష్ణ, కోనేరు సత్యనారాయణ, జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్,జెవిఎస్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ని గెలిపించండి అండగా ఉంటా



ఆదివారం మండల పరిధిలోని జగన్నాథపురం గ్రామంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే ప్రజల పక్షాన నియోజకవర్గ సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని ప్రతి కుటుంబానికి అండగా ఉంటానని అన్నారు. ఈ నియోజకవర్గంలో పోటీ చేస్తున్న కొంతమంది నాయకులు తామ అభివృద్ధి చేశామంటే తమ అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకుంటూ ప్రజలను మాయబుచ్చేందుకు తిరుగుతున్నారని ప్రజలు వారి మాటలు నమ్మే పరిస్థితిలో లేరని కాంగ్రెస్ సిపిఐ కూటమికి ప్రజలు పట్టం కట్టబోతున్నారని అన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ప్రత్యేక గ్రాంట్లు ద్వారా నిధులను తీసుకొస్తే తాజా మాజీ ప్రతినిధులు వాటి నిధులను మళ్లించి అభివృద్ధిని అడ్డుకున్నారని విమర్శించారు. ఐదు సంవత్సరాలపాటు ప్రజలను వారి కష్టాలను పట్టించుకోని నాయకులు డబ్బు మూటలతో వస్తున్నారని వారి ఆటలు కొనసాగకుండా ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు.



**– పెద్దమ్మతల్లి గుడిలో కూనంనేని ప్రత్యేక పూజలు...**

జగన్నాథపురంలో ప్రచారం అనంతరం పెద్దమ్మతల్లిగుడిలో కూనంనేని సాంబశివరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి కూనంనేనినీ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, సిపిఐ, టీడీపీ, జన సమితి నాయకులు కోత్వాల శ్రీనివాస్ రావు, జానకి రెడ్డి, ఎర్రంశెట్టి ముత్తయ్య, ఉపేందర్ నాయక్, ముత్యాల విశ్వనాథం, విసంశెట్టి పూర్ణచంద్రావు, ఉప్పుశెట్టి రాహుల్, కనగాల అనంత రాములు, రత్నాకర్, నల్లమల్ల వేణు, వీరమాచినేని నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## హరిప్రియ విజయం ఖాయ మైపోయింది



పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధిని కోరేది ఒక బిఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. ఎన్నికల అనంతరం కొత్త ప్రభుత్వం ఏర్పడిన 15 రోజుల్లోనే కొమరారం, బోడు గ్రామాలను మండలాలుగా తీర్చిదిద్దుతామని కేటీఆర్ అన్నారు. అదేవిధంగా గోదావరి జిల్లాలను ఇల్లందు పరిసర మండలాల్లోకి రప్పించి ఆ నీటితో ప్రజల పాదాలను కలుగుతామని అన్నారు. ఇల్లందు ప్రాంత సమస్యలను ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి విన్నవిస్తూనే ఉన్నదని, ఆమె పట్టుదలతోనే ఇల్లందులో బస్సు డిపో, ఏకలవ్య ఆశ్రమ పాఠశాలలు, పచ్చదనం పరిశుభ్రతకు కావలసిన నిధులను ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. రానున్న బిఆర్ఎస్ కొత్త ప్రభుత్వంలో రేషన్ షాపుల ద్వారా ప్రతి కుటుంబానికి సన్నబియ్యాన్ని అందిస్తామని, ప్రతి ఒక్క పేద మహిళకు మూడు వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ప్రతి నెల అందిస్తామని, రూ.400 లకే గ్యాస్ సిలిండర్, కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్, గృహలక్ష్మి లాంటి పథకాలను కొనసాగిస్తూ పోడు భూములు సాగు చేసుకుంటున్న ప్రతి రైతుకు పట్టాలు అందజేస్తామని కేటీఆర్ అన్నారు.

వెంకట్ గౌడ్ ప్రవేశం యువతను ఉత్తేజపరిచిందిలి

మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ బి ఆర్ఎస్ పార్టీలోకి రావడం తో యువత ఉత్సాహంగా రెట్టింపైందని, మడత పేరు చెప్పగానే యువతలో ఉత్సాహం చూస్తుంటే చాలా సంతోషంగా ఉందని అన్నారు. అదేవిధంగా బిజెపి నుండి టిఆర్ఎస్ పార్టీలోకి వచ్చిన భాస్కర్ నాయక్ సేవలను పార్టీ వినియోగించుకుంటుందని అన్నారు. సింగరేణి ఆధ్వర్యంలో ప్రారంభంకా పోతున్న పూసపల్లి ఓసి ఉద్యోగులను ఇతర ప్రాంతాలకు బదిలీ చేయబోమని ఈ సందర్భంగా కేటీఆర్ చెప్పారు.

ఎమ్మెల్యే హరిప్రియ హార్సింగ్ నాయక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు నేతృత్వంలో ఇల్లందు నియోజకవర్గంలో జరిగిన ప్రజాసంక్షేమ పథకాలు తనను గెలిపిస్తాయని అన్నారు. 50 ఏళ్లుగా సాధించుకోలేని ఆర్టీసీ బస్ డిపో ను కెసిఆర్ కేటీఆర్ సహాయ సహకారాలతో సాధించుకోగలిగామని ఆమె అన్నారు. మిగిలిపోయిన సంక్షేమ కార్యక్రమాలను కొత్త ప్రభుత్వంలో పూర్తి చేసుకోగలుగుతామని దీనికి ప్రజల ఆశీర్వాదం ఎంతైనా ఉన్ అవసరమని ఆమె అన్నారు. ఈ రోషో కార్యక్రమంలో పార్టీ ఇల్లందు ఎన్నికల ఇన్చార్జి, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మహబూబాబాద్ ఎంపీ మానుత్ కవిత, జడ్పీ చైర్మన్ బిందు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, వైస్ చైర్మన్ జానీ భాష, మున్సిపల్ మాజీ చైర్మన్ మడత రమ, మాజీ వైస్ చైర్మన్ మదత వెంకట్ గౌడ్, టీబీజీకేఎస్ ఇల్లందు బ్రాంచ్ ఉపాధ్యక్షులు ఎస్ రంగనాథ్,జడ్పిటిసి ఉమాదేవి పాల్గొన్నారు .



# రంగ రంగ వైభవంగా అయ్యప్ప స్వామి పడి పూజ మోహోత్సవం

**-పూజా కార్యక్రమాలలో పాల్గొన్న గారపాటి సూర్యనారాయణ, అనురాధ దంపతులు**
**-నా భూతో నా భవిష్యత్ లా పూజ కార్యక్రమం చేయించిన జూనియర్ శర్మ**
**-తోట శ్రీను స్వామి..స్వామి నామం తో మారుమ్రోగిన అయ్యప్ప దేవాలయం**







దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) – స్వామియే శరణమయ్యప్ప..స్వామి శరణం.అయ్యప్ప శరణం అంటూస్వాముల భక్తి పరవశంతో అయ్యప్పలో లీనమైయ్యారు. అయ్యప్ప కరుణా కటాక్షాల కోసం స్వాములు చేస్తున్న కఠోరమైన దీక్షను పాటిస్తూ వేదపండితులు,బ్రహ్మశ్రీ, దైవోజ్ఞ శ్రీశ్రీ కామవరపు విజయమారుతి శర్మ అతి ప్రియమైన ఏకలవ్య శిష్యుడు జూనియర్ శర్మగా పేరుగడించిన తోట శ్రీను స్వామి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. కామవరపు విజయమారుతి శర్మ పర్యవేక్షణలో గారపాటి సూర్యనారాయణ, అనురాధ దంపతులు ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించగా ఎంతో వైభవంగా స్వామి వారి పడి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. స్వామి వారి నామంతో మారు మ్రోగిన అయ్యప్ప దేవాలయానికి అధిక సంఖ్యలో అయ్యప్ప భక్తులు పాల్గొని పాడిపూజా కార్యక్రమాన్ని కన్నులార దర్శించుకున్నారు. విశేషంగా పలు రకాల పూజలు నిర్వహించిన గారపాటి సూర్యనారాయణ, అనురాధ దంపతులచే పూజా కార్యక్రమాలను నిర్వహించిన తోట శ్రీను స్వామి గాత్రము నుండి జలవారినా అయ్యప్ప నామాలను భక్తులు లీనమై పరవశించిపోయారు. పూజా కార్యక్రమాలు నిర్వహించడంలో వారి గురువు వేదపండితులు, దైవోజ్ఞ శ్రీ శ్రీ కామవరపు విజయమారుతి శర్మ చూపించిన దోవను క్రమం తప్పకుండా ఎదుటవారి హృదయాలలో భక్తి పరవశించేలా నామాలను పలుకడంలో ఆయనకు ఆయానే సాటి అనిపించేలా



ఎన్నడూ ఎవరూ తిలకించని ఒక మహ యజ్ఞంలా తోట శ్రీను స్వామి చేపట్టిన పడి పూజా కార్యక్రమాలను అయ్యప్ప స్వామి మాలధారణ చేసిన స్వాములు శ్రీను స్వామి చేయిస్తున్న పూజను భక్తి శ్రేద్దలతో తిలకించారు. అయ్యప్ప గుడిలో నిర్వహించిన పాడిపూజా కార్యక్రమానికి సాక్షాత్తు ఆ అయ్యప్పే దిగి వచ్చి పూజలు చేస్తున్న అయ్యప్ప విగ్రహంలో కొలువుండి ఆయన నుదుటిపై ఒక గులాబీ రేకులా.. ఉండిపోయి అయ్యప్ప విగ్రహానికి ఎన్ని రకాల అభిషేకాలు చేసినా చెరగని గులాబీ రేకును చూస్తూ అయ్యప్ప భక్తులు భక్తి పరవశంతో ఉగిపోయారు. నిజంగా అయ్యప్ప కదిలి వచ్చాడని ఒక్కసారిగా స్వాములు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తోట శ్రీను స్వామికి ఆయన గురువు గారైన కామవరపు విజయమారుతి శర్మ దీక్ష నామం ధండాపాణి అనే బిరుదును, తపస్సు దండాన్ని భక్తుల నడుమ బహుకరించారు. అనంతరం పూజా కార్యక్రమం లో పాల్గొన్న జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ దారా మల్లిఖార్జునరావు, పారేపల్లి భద్రం, దీక్షా నామం దండపాణి బిరుదును పొందిన తోట శ్రీను స్వామిని శాలువాలతో సన్మానించారు. ఆయన శిస్యుడు అయిన పిడుగురాళ్ల శ్రీనివాసరావును అభినందించారు.తొలుత అయ్యప్ప స్వామి వారి కార్యక్రమానికి విచ్చేసిన గారపాటి సూర్యనారాయణ, అనురాధ దంపతులను పూల దండలు దారింప చేసి వేదపండితులు, విజయమారుతి శర్మ, ఆయన కుమార్తె భవ్యశ్రీ, ఆలయ కమిటీ చైర్మన్ పసుమర్తి రామభద్రం ప్రత్యేక ఆహ్వానం పలుకగా స్వామి వారి దేవాలయం భక్తులతో కిక్కిరిసింది. భక్తులకు కన్నుల విందును కలిగించింది.

# సండ్ర వెంకట వీరయ్యని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి



**– టిబిజికెఎస్ వైస్ ప్రెసిడెంట్ రజాక్...**

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – ఈ నెల 30వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో సండ్ర వెంకట వీరయ్యని అత్యధిక మెజార్టీతో కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని సత్తుపల్లి టిబిజికెఎస్ ఆధ్వర్యంలో సత్తుపల్లి సింగరేణి కాలనీ నందు ప్రచార కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. కౌన్సిలర్ అద్దంకి అనిల్ కుమార్, టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో కార్మికుల కుటుంబ సభ్యులను కలిసి సండ్ర వెంకట వీరయ్య సత్తుపల్లిలో అనేక మంచి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని వివరించారు. అదేవిదంగా నియోజక వర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో వుంటూ సమస్యలను



పరిష్కరిస్తున్న సండ్ర వెంకట వీరయ్య కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కార్మికులను కోరారు. సీఎం కెసిఆర్ సింగరేణి కార్మికులకు అనేక వరాలు ప్రకటించడం జరిగిందని, వాటిని సింగరేణి కార్మికులు అనుభవించడం జరుగుతుందన్నారు. అట్టడుగు పేదప్రజానీకం కొరకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని, అమలుకాని హామీలిస్తున్న ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దని కార్మికులకు, ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో వుండే సండ్ర వెంకట వీరయ్య కారు కుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కార్మికులను కోరారు. అదేవిధంగా టిఆర్ఎస్ సత్తుపల్లి అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్యని, సంభాని చంద్రశేఖర్‌ని కలిశారు. ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎండీ.రజాక్, జిఎం చర్చల ప్రతినిధి చెన్నకేశవరావు, జేవిఆర్ ఓసి పిట్ సెక్రటరీ క్రాంతి, రామస్వామి, సురేష్, రమేష్, కొమురయ్య, పొట్టి కిరణ్, నరసింహులు, రాంబాబు, మురళి, వి.శ్రీనివాస్, కనకయ్య, రాజ్ కుమార్, సుధాకర్, తిరుమలరెడ్డి, నరసింహులు, ఐవిరెడ్డి, యూసఫ్, అంబ్రోస్, రఫీ, సాగర్, కుమార్, రషీద్, అస్గర్‌ఖాన్, పోచం శీను, శ్రీను, కవి రాజు, సైమన్, తదితరులు పాల్గొన్నారు.

# శాసనసభ ఎన్నికలలో ఫాసిస్టు బిజెపిని, జతగా ఉన్న బిఆర్ఎస్‌ను, ఎంఐఎంలను ఓడించండి

– ఫాసిస్టు వ్యతిరేక శక్తులను గెలిపించండి
– సిపిఐ (ఎంఎల్) ప్రజాపందా ంండల కార్యదర్శి కొమరం శాంతయ్య




గుండాల, సూర్య (మేజర్ న్యూస్) ఈ నెల 30వ తారీకు జరిగే శాసనసభ ఎన్నికలలో మతోన్మాద ఫాసిస్టు బిజెపిని, జతగా నడుస్తున్న బిఆర్ఎస్, ఎంఐఎం పార్టీలను ఓడించి ఫాసిస్టు వ్యతిరేక శక్తులను గెలిపించాలని సిపిఐ (ఎంఎల్) ప్రజాపందా మండల కార్యదర్శి కొమరం శాంతయ్య, జిల్లా నాయకులు ఈసం శంకర్, వాంకుడోత్ అజయ్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని, దాన్ని జతగాళ్ళుగా ఉన్న బిఆర్ఎస్, ఎంఐఎం లను ఓడించాలని ఓటర్లను సిపిఐ (ఎంఎల్) ప్రజాపందా కోరుతుందని అన్నారు. బిజెపి పార్టీ మతోన్మాదం, ఫాసిజం, దోపిడీ విధానంతో అవినీతికర, నిరంకుశత్వం అనుసరిస్తూ దేశాన్ని చీకటి యుగంలోకి తీసుకుపోతూ, దేశాన్ని జైలుగా మారుస్తూ, దేశమంతటా మణిపూర్, గుజరాత్ లాంటి విద్వేషాలను, కారు చిచ్చులను రగిలిస్తూ ప్రజలను విడదీసి రక్తపుటేరులు పారిస్తుందని అన్నారు. ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే వారిపై ఉపా చట్టం పెట్టి నిర్బంధిస్తుందని అందుకే ఈ పార్టీని ఓడించాలని కోరుతున్నామని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగ సమస్యను పరిష్కరించకుండా, పోడు భూములన్నింటికీ పట్టాలు ఇవ్వకుండా, కాంట్రాక్టు ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయకుండా, పేద ప్రజలకు రేషన్ కార్డులు ఇవ్వకుండా, కేజీ టు పీజీ వరకు ఉచిత విద్య, అందరికీ ఉచిత వైద్యం, సమగ్ర వ్యవసాయ కూలీ చట్టం అమలు చేయకుండా, ఉద్యోగులకు కనీస వేతన చట్టం అమలు చేయకుండా, సమ్మె హక్కు లాంటి ప్రజాస్వామిక ప్రక్రియలను గౌరవించకుండా తిరిగి ఎన్నికలలో మమ్మల్ని గెలిపించండని ప్రచారం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలో సిపిఐ (ఎంఎల్) ప్రజాపందా 3 స్థానాలలో పోటీ చేస్తుందని, సత్తుపల్లి (ఖమ్మంజిల్లా), సూర్యాపేట, అశ్వరావుపేటలలో తమ పార్టీ అభ్యర్థులను పోటీలో నిలిపిందని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ గుమ్మడి అనురాధను బలపరుస్తుందన్నారు. ఈ స్థానాలలో వీరిని గెలిపించాలని ఓటర్లను కోరారు. మిగిలిన స్థానాలలో బిజెపి, బిఆర్ఎస్, ఎంఐఎంల ఫాసిస్టు, నిరంకుశ, మతోన్మాద విధానాలను తిరస్కరిస్తూ వారిని ఓడించాలని, వారిని ఓడించగలిగే సమీప ప్రత్యర్థిని ఎంచుకోవాలని, వారిని గెలిపించాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు యనగంటి గణేష్, కోడూరి జగన్, తెల్లం రాజు, సనప కుమార్, పూనెం మంగయ్య, కుంజ రమేష్, మోకాల పాపయ్య, తదితరులు పాల్గొన్నారు.

# టీబీజీకేస్ ఆధ్వర్యంలో కేటీఆర్ రోడ్‌షోకు కదిలిన సింగరేణియులు

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – కొత్తగూడెం నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ ఆదివారం తెలంగాణ ఐటి, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు. గణేష్ టెంపుల్ నుంచి సూపర్ బజార్ రైల్వే స్టేషన్ వరకు సాగిన రోడ్ షోలో కొత్తగూడెం ఏరియా టిబిజికెఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి.రజాక్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున సింగరేణి కార్మికులు పాల్గొని రోడ్ షోను విజయవంతం చేశారు. ఈ సందర్బంగా కేటీఆర్ సభకు భారీ ఎత్తున హాజరై రోడ్ షోను విజయవంతం చేసిన కార్మికులకు రజాక్ కృతజ్ఞతలు తెలిపారు.



# పదవ వార్డులో గడపగడపకు సిపిఐ ప్రచారం





**- అవినీతిని ప్రశ్నించే ప్రజా గొంతుక కూనంనేని గెలిపిద్దాం**
**-కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడదాం**

కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్) - తెలంగాణ రాష్ట్ర శాసనసభకు జరుగుతున్న ఎన్నికలను పురస్కరించుకొని కాంగ్రెస్, సిపిఎం, టీజేఎస్, మేధావి వర్గాలు బలపరిచిన సిపిఐ అభ్యర్థి కునంనేని సాంబశివరావు విజయాన్ని కాంక్షిస్తూ పదో వార్డులోని నెహ్రూబస్తిలో ఇంటింటికీ, గడపగడపకి కంకి కోడవలి గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మాజీ మున్సిపల్ లీడర్ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల నాయకులు హారసింగ్, సత్యరాజ్, కాంపెల్లి దుర్గయ్య, పదో వార్డ్ కౌన్సిలర్ మునిగడప పద్మలు మాట్లాడుతూ శాసనసభలో అవినీతి పై ప్రశ్నించే కార్మిక, కర్షక, బడుగు, బలహీన వర్గాల ప్రజా గొంతుక కామ్రేడ్ కునంనేని సాంబశివరావుని అత్యధిక మెజార్టీతో గెలిపించి రాష్ట్రంలో సోనియా గాంధీ నాయకత్వంలో రాష్ట్ర కాంగ్రెస్ స్టార్ క్యాంపెనర్స్ రేవంత్ రెడ్డి ,భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గార్ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తేవాలని, తెలంగాణ రాష్ట్రాన్ని అందించిన అమ్మ సోనియమ్మ కలను సహకారం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారం కొస్తే 6 గ్యారెంటీ పథకాలను మంజూరు చేస్తుందన్నారు. వయోవృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకి వాయిదాల పద్ధతి కాకుండా ఒకేసారి రూ.4016 ల పెన్షన్ ,రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి నెలకు రూ.2500 లు గృహలక్ష్మి పథకం ,ప్రతి ఇంటికి 200 యూనిట్ల కరెంటు ఉచితం, అలాగే కల్యాణ లక్ష్మి పథకం కింద రూ.10116 తో పాటు తులం బంగారం, అదేవిధంగా రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి ఆరోగ్య భీమా 10 లక్షలు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, విద్యార్థులకు 18 సంవత్సరాలు దాటిన చదువుకునే విద్యార్థులకు స్కూటీలు, ఉద్యోగ క్యాలెండర్ డిక్లరేషన్, రేషన్ షాపులలో 9 రకాల నిత్యవసరాలను నిత్యవసర వస్తువులు అలాగే రైతు స్కీములు తదితర అనేక పథకాలను తన మేనిఫెస్టోలో చేర్చిందన్నారు. అందుకే తదితర పథకాలు అమలు కావాలంటే బ్యాలెట్ బాక్స్‌లోని 3వ నెంబర్ కంకి కొడవలి గుర్తుపై ఓటేసి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలో తీసుకురావాలని ప్రజలకు వారు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు హారసింగ్, సత్యరాజ్ దుర్గయ్య, సిపిఐ నాయకులు అల్లకొండ మోహన్, హాజరయ్య, తమ్మ బాబురావు, గట్టు చందు, గోపి, ఎస్కే.అస్లం, వేణు, మార్తమ్మ, మంగమ్మ, రాజేశ్వరి, వెంకట్ లక్ష్మి, సునీత, తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ రోడ్ షోకు కదం తొక్కిన బాలాజీ నగర్ గ్రామస్తులు



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్) - రాష్ట్రంలో అసెంబ్లీఎన్నికలు ఇంకా పది రోజులలో ముగుస్తాయన్న క్రమంలో రాష్ట్ర పురపాలక శాఖ ఐటి శాఖ మంత్రివర్యులు కేటీఆర్ రోడ్ షోకు ఇల్లందు మండలం బాలాజీ నగర్ గ్రామస్తులు కదం తొక్కారు. ఇల్లందు వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్ కుమార్, మండలకు ఆప్షన్ సభ్యులు మహమ్మద్ ఘాజీ, యాకయ్య, మహేష్ నిమ్మల రాముల, నలిమేల శంకర్ అడపమల్లేష్ ఆధ్వర్యంలో సుమారు 150 మంది గ్రామస్తులు పాద నడకన బయలుదేరగా 70 మంది బైకులతో ఆజాద్ నగర్, కరెంట్ ఆఫీస్, గవర్నమెంట్ హాస్పటల్,జగదాంబ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. డప్పుల చప్పళ్ల మధ్యన సాగిన ర్యాలీ పలువురిని ఆకట్టుకుంది. . ఈ రోడ్డు షో వెంట ఇల్లందు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి రాజ్యసభ సభ్యులువద్దిరాజు రవిచంద్ర, మొహబాద పార్లమెంట్ సభ్యులు కవిత, మహబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ ఆంగోత్ బిందు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ దిండు గల రాజేందర్, ఇల్లందు మున్సిపల్ వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాషా, ఇల్లందు పట్టణ అధ్యక్షులు నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఇందిరాగాంధీ చేపట్టిన సంస్కరణలే దేశానికి శ్రీరామరక్ష



**-డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల**

పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) - భారతదేశానికి ఇందిరాగాంధీ హయాంలో చేపట్టిన సంస్కరణలే దేశానికి శ్రీరామరక్ష అని కాంగ్రెస్ నాయకులు, డీసీఎంస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఆదివారం పాత పాల్వంచలో కొత్వాల స్వగృహంలో కార్యక్రమాలు నిర్వహించారు. ఇందిరాగాంధీ చిత్రపటానికి కొత్వాల పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ప్రాణ త్యాగం చేసిన ఉక్కు మహిళా ఇందిరాగాంధీ అని కొత్వాల కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎస్‌టియు నూతన కార్యవర్గం ఎన్నిక



**- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులుగా బానోత్ మంగీలాల్**

చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) - రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్‌టియుటిఎస్) భద్రాద్రికొత్తగూడెం కొత్త జిల్లా కౌన్సిల్ సమావేశం చుంచుపల్లి మండలం బాబుక్యాంపు హైస్కూల్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఖమ్మం జిల్లా ఎస్‌టియుటిఎస్ అధ్యక్షులు మాధవరావు ఎన్నికల అధికారిగా పాల్గొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడుగా బాణోత్ మంగీలాల్, ప్రధాన కార్యదర్శిగా బట్టు చందర్, అసోసియేట్ అధ్యక్షులుగా ఎం.జ్యోతిరాణి, కె.సుధాకర్, ఎం.సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా బి.గోపాల్, ఎస్.లక్ష్మయ్య, జి.వస్య, హరిసింగ్, అదనపు ప్రధాన కార్యదర్శులు బి.సుబ్బారావు, బి.రాజువాల్, జి.రమేష్, కార్యదర్శిగా ఎ.మోహన్, బి.పుల్లారావు, ఐ.దీనమ్మ, సిహెచ్.నాగమణి, ఆర్థిక కార్యదర్శిగా బోడ వెంకట్ లు ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గం తో మాధవరావు ప్రమాణ స్వీకారం చేయించారు.



## అయ్యప్ప స్వాములకు అన్నదాన ప్రసాద వితరణ

**- పాలకమండలి చైర్మన్ లోధ్ కృష్ణ.**




ఇల్లందు టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) - ఇల్లందు పట్టణంలో ప్రఖ్యాతిగాంచిన శ్రీ హరిహర క్షేత్రంలో మాల ధరించిన అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఈ నెల 21 నుండి ఉంటుందని అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమం దిగ్విజయం చేయాలని అయ్యప్ప స్వామి కృష్ణ ఆదివారం తెలిపారు. ఈ నెల 27న కార్తీక పౌర్ణమి సందర్భంగా 20 వేల ప్రమిదలతొ దీపా అలంకరణ కార్యక్రమం సాయంత్రం 6 గంటలకు నిర్వహించబడుతుందని ఆయన పేర్కొన్నారు. డిసెంబర్ 17 ఆదివారం రోజున మహా పడిపూజ కార్యక్రమం ఉందని తెలిపారు. పడిపూజ కార్యక్రమం గణేష్ గురు స్వామి ఆలయ అర్చకులు ప్రదీప్ గురుస్వామి ఆధ్వర్యంలో జరుగుతుందని ఆయన తెలిపారు.

## బిఅర్ఎస్‌లో భారీ చేరికలు



పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) - పాల్వంచలోని పెద్ద బంగారుజాల నుండి 30 కుటుంబాలు బా.ర.సా పార్టీలో జాయిన్ అయ్యారు. పార్టీ నాయకులు ఎడవల్లి నవీన్ కుమార్ వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఎడవల్లి నవీన్ మాట్లాడుతూ రాష్ట్రంలో మరోసారి అధికారంలోకి వచ్చేది బిఆర్ ఎస్ యే నని, కేసిఆర్ కు హ్యాట్రిక్ ను అందిచడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, దేశంలో ఎక్కడ లేనివిధంగా కెసిఆర్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తుందని,నియోజక వర్గంలో వనమా వెంకేశ్వరరావు గెలుపుకు కలిసి అందరం కృషి చేద్దామన్నారు. టూరిస్ట్ నాయకులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. స్థానిక నాయకులను ఎన్నుకుంటేనే మనకు అందుబాటులో ఉంటారని, అలాగే ఒడిపోతామని తెలిసి కూడా కొందరు వేరే వారి టికెట్‌ని లాక్కుంటారన్నారు.ఈ పదిరోజుల ప్రతిఒక్కరూ కష్టపడి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎడవల్లి సుశీల, భూక్యా చంద్రశేఖర్, చాంద్ పాషా, సూర్య కిరణ్, తాటి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## కూనంనేని గెలుపుకై పనిచేస్తా

**- కొమ్రరాజు విజయ్**

పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) - మండలపరిదిలోని భాపూజీ నగర్‌కి చెందిన బిఆర్ ఎస్ యువ నాయకుడు కొమ్రరాజు విజయ్ ఆదివారం తన స్వగృహంలో సుమారు 300 మందితో కూనంనేని, నాగ సితారములు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ పార్టీ కోసం కాంగ్రెస్ బలపరచిన అభ్యర్థి గెలుపు కోసం శక్తి వంచనలేకుండా పని చేస్తానని తెలిపారు.



# దివ్యాంగులకు మేలు చేసే వారికే ఓటు వేయాలి



టివిపిఎస్ వ్యవస్థాపకులు సతీష్ గుండపునేని



కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) - 2023 అసెంబ్లీ ఎన్నికలలో కొత్తగూడెం నియోజకవర్గం నుండి సింహం గుర్తుపై పోటీ చేస్తున్న కొత్తగూడెం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు, మాజీ ముఖ్యమంత్రి కుమారుడు జలగం వెంకట్రావుకు ఓటు వేసి గెలిపించాలని టీవీపీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు సతీష్ గుండపునేని దివ్యంగులకు పిలుపునిచ్చారు. ఆదివారం రైటర్ బస్తి పెద్దమ్మగుడి ఆవరణలో నిర్వహించిన దివ్యాంగమిత్రుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమ%శీ%లో సతీష్ పిలుపు మేరకు 350 టీవీపీఎస్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ కొత్తగూడెం 5000 మంది దివ్యంగులు ఉండగా వారిలో సుమారు 3500 మంది ఓటు హక్కు కలిగి ఉన్నారు వారి కుటుంబ సభ్యులతో కలుపుకుంటే ఈ సంఖ్య చాలా ఎక్కువ అని దివ్యాంగులని ఏ పార్టీ కూడా ఇంతవరకు గుర్తించలేదని, జలగం వెంకటరావు దివ్యాంగుల ఐక్యతను గుర్తించి రాబోయే ఎన్నికల్లో తనతో కలిసి పనిచేస్తే సమాజంలో దివ్యాంగులు సైతం ఆత్మగౌరవంగా జీవించేలా అవకాశం కల్పిస్తానని మాట ఇచ్చారు అన్ని సంక్షేమ పథకాలలో దివ్యాంగుల వాటా దివ్యాంగులకు అమలయ్యేలా చూస్తానని, నా మొదటి ప్రాధాన్యత దివ్యాంగులకే అని అన్నారని అందుకే ఆయనకు ఓటు వేయాలని టీవీఎస్ తీర్మానం చేసిందని తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమానికి జలగం వెంకట్రావు విచ్చేసి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎంతమంది దివ్యాంగులకు దళిత బంధు,బిసి బంధు, డబుల్ బెడ్ బెడ్రూంలు ఎటువంటి హరితోషికం ఆశించకుండా , పైరవీలు లేకుండా న్యాయంగా వారికి అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ, చుంచుపల్లి, సుజాతనగర్, లక్ష్మీదేవి పల్లి మండలాల అధ్యక్షులతో సుమారు 350 మంది టీవీపీఎస్ ముఖ్య కార్యకర్తలు పాల్గొని సింహం గుర్తుకు ఓటేయాలని తీర్మానించారు. పైరవీలు ఆశించకుండా న్యాయంగా వారికి అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ, చుంచుపల్లి, సుజాతనగర్, లక్ష్మీదేవి పల్లి మండలాల అధ్యక్షులతో సుమారు 350 మంది టీవీపీఎస్ ముఖ్య కార్యకర్తలు పాల్గొని సింహం గుర్తుకు ఓటేయాలని తీర్మానించారు.

## కేటీఆర్‌కు స్వాగతం పలికిన రైతుబంధు జిల్లా అధ్యక్షులు జోగేశ్వరరావు



దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) - నియోజవర్గ కేంద్రం అశ్వరావుపేటకు ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఆదివారం రోడ్ షో నిర్వహించారు. ఈ మేరకు రైతుబంధు జిల్లా అధ్యక్షులు, దమ్మపేట సొసైటీ అధ్యక్షులు, రావు జోగేశ్వరరావు పుష్ప గుచ్ఛం అందించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేటీఆర్ ఎన్నికల పరిస్థితులపై రావు జోగేశ్వరరావును అడిగి తెలుసుకున్నారు. అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావును అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కేటీఆర్ సూచించినట్లు సమాచారం. కేటీఆర్‌కు స్వాగతం పలికిన వాళ్లలో అశ్వరావుపేట నియోజకవర్గం ఎన్నికలు ఇంచార్జ్ ఉప్పల వెంకటరమణ ఉన్నారు.

---

## సిపిఐ పార్టీలో 50 కుటుంబాల చేరిక



లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) - మండలంలోని లాలుతండ గ్రామంలో 50 కుటుంబాలు సిపిఐ జిల్లా కార్యదర్శి ఆధ్వర్యంలో చేరారు. బడుగు బలహీన వర్గాల ప్రజల పక్షాన నిలబడే కమ్యూనిస్టులతో మేముంటామంటూ గ్రామస్తులన్నారు. నాటి నుండి నేటి వరకు నియోజకవర్గంలోని కమ్యూనిస్టు పార్టీకి రథసారథిగా ఉన్న కోనమనేని సాంబశివరావు ఈ ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో కూనంనేని భరత్, మండల కార్యదర్శి చంద్రగిరి శ్రీనివాసరావు, ఎంపీటీసీ గోవిందు, మాజీ ఎంపీటీసీ కళ్లెం సత్యనారాయణ, ఉపసర్పంచ్ మంగ్య, బికా, సకురో, ధర్మ, రవి, నెహ్రూ, సంగం రాము, వెంకటనరసయ్య, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## చర్లలో కాంగ్రెస్ ప్రచారం అదరహో



- ప్రజాదరణతో దూసుకుపోతున్న పొదేం

చర్ల, సూర్య (మేజర్ న్యూస్) - మండలంలోని ప్రధాన రహదారుల గుండా స్థానిక ఎమ్మెల్యే పొదేం వీరయ్యను గెలిపించాలని చేస్తున్న కాంగ్రెస్ ప్రచారం అదిరింది. ఆదివారం చర్ల ప్రాంతంలో ప్రచార రథాల నడుమ ప్రచారం నిర్వహిస్తూ నాయకులు కార్యకర్తలు సందడి చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రచార కార్యకర్తలు మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థిగా ఉన్న పొదేం వీరయ్య ను గెలిపియ్యడమే ప్రతి ఓటరుకు ఉన్న బాధ్యతని గుర్తు చేశారు ఓటరు ప్రచారంలో తమ సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని, 6 గ్యారంటీలను విశ్వసిస్తున్నారన్నారు. ప్రధానంగా గ్యాస్ ధర మహిళలకు పెన్షన్ రెండు లక్షల రుణమాఫీ మహిళలకు ఉచిత ప్రయాణం కౌలు రైతులకు రైతులకు రైతుబంధు తదితర పథకాలను ప్రజలు హర్షిస్తున్నారని అన్నారు. ప్రచారంలో ఎక్కడ కూడా వ్యతిరేకత వ్యక్తం కావడం లేదని ప్రజలు ఓటర్లు సంతోషం వ్యక్తం చేయడం పట్ల ప్రచారంలో కొత్తవారు చేరికతో జనాకర్షణగా కొనసాగుతోందన్నారు. చర్ల గ్రామంలో కాంగ్రెస్ పట్టు చెక్కుచెదరలేదని నిరూపిస్తున్నామన్నారు. ఆరు గ్యారెంటీలతో ఆకర్షణీయంగా ముందుకు వెళుతున్నామని తెలుపుతున్నారు. ఈ ప్రచారంలో ఒకరు ఎక్కువ ఒకరు తక్కువ కాకుండా అంతా సమానమే అన్నట్టుగా ప్రచారం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్ పరుచూరి రవికుమార్ చీమలమర్రి మురళీకృష్ణ జడ్పీటిసి ఇర్ఫార్ శాంత మండల అధ్యక్షులు ఆవుల విజయభాస్కర్‌రెడ్డి, జవ్వాది రవికుమార్, సిపిఐ నాయకులు కల్లూరు వెంకటేశ్వరరావు విజయ్‌నాయుడు, సాల్మన్‌రాజ్ వీరకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నుండి కాంగ్రెస్‌లో చేరిన ఖాజాపాషా

- బిజెపిలో ముస్లీం మైనార్టీలను పట్టించుకొనే నాధుడెలేడని ఆరోపణ

ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) - తెలంగాణ మలి దశ ఉద్యమకారుడు, బిజెపి జిల్లా మైనారిటీ విభాగ అధ్యక్షులు ఎండి.ఖాజాపాషా కాంగ్రెస్ పార్టీ ఇల్లందు అసెంబ్లీ ఎన్నికల ఇంచార్జి మువ్వా విజయ్ బాబు, మున్సిపల్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దమ్మలపాటి వెంకటేశ్వరరావుల ఆధ్వర్యంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఖాజా పాషా స్వగ్రామమైన లలితాపురం గ్రామంలో 30 మంది తో ఈ చేరికలు కార్యక్రమం జరిగింది. ఖాజా పాషా విద్యార్థి దశలోనే స్వర్గీయ నందమూరి తారకరామారావు స్థాపించిన తెలుగు దేశం పార్టీ విధి విధానాలకు ఆకర్షితుడై ఆ పార్టీలో చేశారు. రాష్ట్రంలో మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఆయన తెలంగాణ మలి దశ ఉద్యమంలో పని చేస్తూ అనేక కేసుల్లో జైలుకు వెళ్లారు. 2014 లో తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొంతకాలం పనిచేసి, ఉద్యమ కారులను పార్టీ పట్టించుకోవడంలేదని మనస్తాపం చెంది 2020 లో భారత ప్రధాని మోడీ విధానాలను నచ్చి బిజెపి తీర్థం పుచ్చుకున్నట్లు ఖాజా చెప్పారు. అయితే జిల్లా మైనార్టీ శాఖ అధ్యక్షునిగా చేసిన తాను మైనారిటీలకు సరైన ప్రాధాన్యత లేక పోవడం తో రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ప్రకటించారు.ఇదిలా ఉండగా తాను బిజెపిలో ఉన్న సమయంలో జిల్లాలోని ముస్లీం సోదరులు సైతం తనను వేరుగా చూసే వారన్నారు. సర్వ మత సమానవత్వం అనే నినాదంతో కాంగ్రెస్ పనిచేస్తున్నందున చేరినట్లు ఆయన తెలిపారు.



## అభివృద్ధి జరగాలంటే.. జలగాన్ని గెలిపించాలి

- పాల్వంచలో స్వతంత్ర్య అభ్యర్థి జలగం విస్తృత ప్రచారం



పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) - పాల్వంచ మండలంలో ప్రజలు, మహిళలు పూల జల్లులతో హారతి ఇస్తూ కొత్తగూడెం నియోజకవర్గ ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి జలగం వెంకట్రావుకి ఘన స్వాగతం పలికారు. ఆదివారం ఉదయం 6 గంటల నుండి పాల్వంచ మండల పరిధిలోని దంతలబోరా ఎస్సీ కాలనీ, బంద్రగొండ సంఘం, నారాయణరావుపేట ఎస్సీ కాలనీ, నారాయణరావుపేట, నాగారం, రంగాపురం, రంగాపురం కాలనీ గ్రామాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి జలగం వెంకట్రావు అన్ని గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజల వద్దకు వెళ్లి మాట్లాడుతూ గతంలో ఎమ్మెల్యే ఉన్నప్పుడు చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ మళ్లీ మీ ఆశీస్సులు కావాలని, సింహం గుర్తుకు ఓటేసి నన్ను గెలిపిస్తే మళ్లీ చేసే అభివృద్ధిని ముందుకు తీసుకుపోతానని, యువతకు ఉద్యోగ అవకాశాలు కోసం నూతన పరిశ్రమల కోసం కృషి చేస్తానన్నారు. ప్రజలకు అభివృద్ధి కావాలా చందాలు, దందాలు, దోపిడి, అరాచకం కావాలా ప్రజల ఆలోచించి మీ అమూల్యమైన ఓటుని సింహం గుర్తుకి వెయ్యాలని కోరారు.

# భద్రాచలం ఎమ్మెల్యే అభ్యర్థి వెంకటరావుని గెలిపించండి



**– భద్రాచలం నియోజకవర్గం చేసే బాధ్యత నాదే....**
**– రాష్ట్ర మంత్రి కల్వకుంట్ల తారక రామారావు...**



భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్) – త్వరలో తెలంగాణలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బి ఆర్ఎస్ పార్టీ దే అధికారం అని, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. భద్రాచలం ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావు గెలుపు ఆకాంక్షిస్తూ ప్రచారంలో భాగంగా ఆ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు భద్రాచలంలో ఆదివారం నిర్వహించిన రోడ్ షోలో పాల్గొన డానికి వచ్చిన కేటీఆర్‌కు ఆపార్టీ శ్రేణులు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ముందుగా బిపిఎల్ సారపాకలో హెలిపాడ్ దిగి అక్కడి నుండి వాహనాల్లో భద్రాచలం అంబేద్కర్ సెంటర్ కు చేరుకున్నారు.... అనంతరం రోడ్ షో కార్నర్ మీటింగ్ లో ఆయన మాట్లాడారు. పార్టీ శ్రేణుల కార్యకర్తలు జోష్ ఉద్దేశించి అరే.. మీరు లొల్లి పెడితే ఎట్లా... భద్రాచలంలో గెలుపు మనదే అని నెమ్మదింప చేశారు... అంతే కాదు నా పేరే తారక రాముడు నేను భద్రాచలానికి న్యాయం చేస్తానని పార్టీ శ్రేణులకు భద్రాచలం ప్రజలకు ఆయన భరోసా కల్పించారు. భద్రాచలం గోదావరి వరద ముప్పు బాధితు లు అడిగిన ప్రశ్నలకు గోదావరి వరద ముంపుకు గురికాకుండ కరకట్ట నిర్మాణం చేపట్టడానికి 38.5 కోట్లు మంజూరు చేసామన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకటరావుకు మీరు ఓట్లు వేసి గెలిపించినంక కొత్త శాసనసభ్యుడు వెంకటరావు ను తీసుకొని వారం రోజుల తర్వాత మళ్ళీ వచ్చి మీ అందరి సమక్షంలో రాములవారిని దర్శించుకొని విజయోత్సవాలు తప్పకుండ మీ అందరి తో కలసి సంబరాలు జరుపుకుందాం అని అన్నారు...

ముఖ్యమంత్రి కేసీఆర్ కు భద్రాచల రాముని మీద ప్రేమ ఉండబట్టే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాగా పేరు నామకరణం చేశా రని తెలిపారు. అధికారులు చెప్పిన విధంగా ఎన్నికల కోడ్ ను ఉల్లంఘించా కూడదని, మళ్లీ వచ్చిన తర్వాత శ్రీ సీతారామచంద్రస్వామివారిని దర్శించుకుంటానని చెప్పారు... 2014 సంవత్సరం ఎన్నికల తర్వాత రెండు సార్లు భద్రాచలంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేను గెలిపించలేదని, రాబోయే ఎన్నికల్లో బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని వెంకట్రావుని గెలిపించాలని కోరారు.... రాష్ట్రంలో గులాబీ విప్లవ%శీ% రాబోతుందని ,భద్రాచలంలో గులాబీ జెండ ఎగర వేయాలని ప్రజలకు పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. మాకు ఒక అవకాశం ఇవ్వండి అని కాంగ్రెస్ అడుగుతుంది. ఒకసారి కాదు 11 సార్లు అంటే 55 సంవత్సరాల పాటు మీరు ఆదరించి ,ఆశీర్వదించి అవకాశం ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి ఎక్కడ కనబడుతుందని ప్రశ్నించారు. రాష్ట్రంలో 9 సంవత్సరాల కాలంలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజా అభివృద్ధి కోసం పాటుపడింది టిఆర్ఎస్ పార్టీ అన్నారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టబోతున్నారని స్పష్టం చేశారు... భద్రాచలంలో రైతులకు కోల్డ్ స్టోరేజీ ఏర్పాటు చేస్తానని, వెంకటాపురంలో జూనియర్ కాలేజీ, చర్లలో డిగ్రీ కాలేజీ, ఆంధ్రలో వీలీనమైన 5 గ్రామపంచాయతీలను కూడ తెలంగాణకు వచ్చే విధంగా నా వంతు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు... రాష్ట్రములో బిఆర్ఎస్ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత వెంటనే18 సంవత్సరాలు వయసు నిండిన ప్రతి కోడలకు రూ 3000/- రూపాయలు ప్రతి నెల వచ్చే విధంగా ఏర్పాటు చేస్తామని అత్తలకు ఆవసర పింఛన్లను 5000 రూపాయల వరకు పెంచుతామని తెలిపారు.. భూమి ఉన్న రైతుకే ఐదు లక్షల బీమా వర్తింప చేసేది... కానీ ఇకనుండి ప్రతి కుటుంబంలో ఒకరికి ఐదు లక్షల బీమాను వర్తింపచేస్తామని, లంబాడి తండాలను, గిరిజన గ్రామాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి గిరిజనుల అభివృద్ధికి కృషి చేసిన ప్రభుత్వము టిఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు. ఓటు వేసేటప్పుడు ఆలోచించి బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు మీ ఓటు వేసి వెంకట్రావును గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టిఆర్ఎస్ అధ్యక్షులు పినపాక ఎమ్మెల్యే ప్రభుత్వవిప్ రేగా కాంతారావు, భద్రాచలం నియోజకవర్గం ఇన్చార్జి ఎమ్మెల్సీ తాత మధు, పార్లమెంటు సభ్యురాలు మాలోతు కవిత రావులపల్లి రాంప్రసాద్ ,మాజీ చర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ బోదెబోయిన బుచ్చయ్య భద్రాచలం అధ్యక్ష కార్యదర్శులు తిరుపతిరావు, కృష్ణమూర్తి, బిఆర్ఎస్ 5 మండలాల అధ్యక్షులు పార్టీ శ్రేణులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## తండ్రి బాటలో తనయుడు

**దర్శనానికి రాకుండానే పట్టణంలో పర్యటన**
**– అసహనం వ్యక్తం చేస్తున్న రామక్తులు**



భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్) – అయోధ్యగా విరాజిల్లుతున్న భద్రాచల సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో స్వామివారి దర్శనాన్ని వచ్చేందుకు కల్వకుంట్ల కుటుంబం వెనకడుగు వేస్తుంది. ఆదివారం భద్రాచల పట్టణంలో కేటీ రామారావు పర్యటన జరిగిన విషయం విధితమే. భద్రాద్రి పట్టణంలోని పలు ప్రధాన రహదారుల్లో పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం నిర్వహించిన కేటీఆర్‌కు భద్రాద్రికి వచ్చి ఆ రామయ్యను దర్శించుకునే తీరిక లేదని రామభక్తులు అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు భద్రాద్రి ఆలయ అభివృద్ధికి తమ పార్టీ కట్టుబడి ఉందని ప్రకటనలు విడుదల చేస్తూనే మరోవైపు భద్రాద్రికి వచ్చి రాములు వారిని దర్శించకపోవడం ఏంటని రామభక్తులు వాపోతున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ముఖ్యమంత్రి హోదాలో తన తండ్రి కెసిఆర్ అవలంబిస్తున్న తీరుని తనయుడు కేటీఆర్ కూడా అవలంబిస్తున్నారని ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా కేటీఆర్ పర్యటనలో భాగంగా అంబేద్కర్ సెంటర్ వద్ద నిర్వహించిన కార్నర్ మీటింగ్లో భద్రాద్రి ఆలయ అభివృద్ధిపై ప్రస్తావించడం కోసమేరుపు.

## పైడి సాయి ఆధ్వర్యంలో కేటీఆర్ రోడ్ షోకు భారీగా తరలిన యువకులు

**– అశ్వారావుపేట వరకు బైక్ ర్యాలీ**



దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) –ఎన్నికల ప్రచారంలో భాగంగా నియోజకవర్గ కేంద్రం అశ్వారావు పేటలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కెటీ రామారావు పాల్గొని రోడ్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమనికి మండలంలోని పలు గ్రామాలనుంచి భారీగా యువకులు తరలివెళ్లేరు బీ ఆర్ యస్ యువనాయకుడు, జడ్పీటీసీ పైడి తనయుడు పైడి సాయికుమార్ ఆధ్వర్యంలో యువకులు అధికసంఖ్యలో తరలి పట్టణంలోని నెమలిపేట గ్రామం నుండి అశ్వారావుపేట వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. మండలంలో ఎన్నికల ప్రచారాలలో చురుకుగా పాల్గొంటూ బిఆర్‌యస్ అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు గెలుపుకు కృషి చేస్తూ ఓటర్లకు చేరువయ్యి మండలంలోని పలు గిరిజన గ్రామాలలో ప్రత్యేక స్థానాన్ని ఏర్పాటు చేసుకున్న పైడి సాయికుమార్ వెంట యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జనమంతా జలగం వైపే చూపు





**– అడుగడుగునా మంగళ హారతులతో స్వాగతం....**
**– సింహానికి ఎదురు లేదా... విజయం తథ్యమేనా.....**





పాల్వంచ సూర్య (మేజర్‌న్యూస్) – కొత్తగూడెం ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న జలగం వెంకట్రావు ఆదివారం పాల్వంచలోని దళితుల బోరు తదితర ప్రాంతాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పరిసర గ్రామాలలోని ప్రజలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కొంతమంది దంతలబోరు గ్రామస్తులు ప్రముఖ న్యాయవాది మాట్లాడుతూ పాల్వంచ మండలంలో మారుమూల గ్రామం 2004 వరకు భూర్గంపహాడ్ నియోజకవర్గంలో ఉండేది 2009 నుండి కొత్తగూడెం నియోజకవర్గంలోకి వచ్చింది. దంతలబోర్ గ్రామానికి మెయిన్ రోడ్ దారుణమైన మట్టిరోడ్డు ఉండేదని దాన్ని రోడ్డు అనేకంటే వానాకాలంలో దమ్ము చేసిన వరి పొలంలా ఉండేదని తెలిపారు. బూర్గంపాడు ఎమ్మెల్యేలుగా వున్న కుంజా బిక్షం, పాయం వెంకటేశ్వర్లు కానీ 2009 లో ఎమ్మెల్యే అయిన కూనంనేని కానీ 2004 ప్రాంతంలో మంత్రిగా వున్న వనమా కానీ రోడ్డు శాంక్షన్ చేయించలేకపోయారు. 2014 లో తెలంగాణ ఏర్పడ్డాక జలగం వెంకట రావు ఎమ్మెల్యే అయ్యారు. జలగం ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత మెసేజ్ పెడితే సమస్య పరిష్కరిస్తానని చెప్పిన దాని ప్రకారం అనేక సార్లు రోడ్డు సమస్య అయన దృష్టికి కొంతమంది గ్రామస్తులు ఓ ప్రముఖ న్యాయవాది జలగం దృష్టికి తీసుకువెళ్లారని తెలిపారు. ఒకసారి వర్షాకాలంలో అయన వాళ్ళ అబ్బాయిని అమెరికాలో చేర్పించటానికి వెళ్లిన సందర్భంలో భయంకరమైన బురదతో వున్న మా ఊరి రోడ్డు ఫోటోలు తీసి ఆయనకు వాట్సాప్‌లో పెట్టి నాట్లు వేయటానికి రమ్మని పెట్టాను. ఆయన నాకు జవాబు ఇస్తూ అమెరికాలో వున్నాను రాగానే చేస్తానని నన్ను ఇబ్బంది పెట్టకండి అని జవాబు ఇచ్చారని తెలిపారు. అయన అమెరికానుండి రాగానే రోడ్డు కోసం ఎమ్మెల్యే నిధులనుండి సుమారు 65 లక్షలు మంజూరు చేయటమే కాకుండా టెండర్ కూడా చేయించి నాకు వారి క్యాంప్ ఆఫీస్ నుండి ఫోన్ చేయించి మి ఊరి రోడ్డు శాంక్షన్ చేసానని చెప్పించారు. అన్న ప్రకారం రోడ్డు పని పూర్తి చేయించారు. నిజానికి అప్పట్లో ఆయన్ని ఇబ్బంది పెట్టే విధంగా విమర్శిస్తూ మెసేజ్‌లు పోస్టింగ్‌లు పెట్టేవాడిని. అయినా మనసులో పెట్టుకోకుండా రోడ్డు ఇచ్చారు. ఆ విధంగా అభివృద్ధి చేసే వ్యక్తులను మళ్ళీ ఎన్నుకుంటే ఊరికి, నియోజకవర్గానికి ఎన్నో అభివృద్ధి పనులు చేయించుకోవచ్చని తెలిపారు.

# దాచాపురంలో రక్త దానం శిబిరం విజయవంతం



వైరాసూర్యమేజర్ న్యూస్:- మార్పు స్వచ్ఛంద సంస్థ, వైరా ఆధ్వర్యంలో తలసేమియా బాధిత పిల్లల సహాయం కోసం ఆదివారం వైరా మండలం దాచాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన రక్తదానం శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. గ్రామంలోని 20 మంది యువకులు స్వచ్ఛందంగా తరలి వచ్చి రక్త దానం చేశారు. ఈ సందర్భంగా మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత మాట్లాడుతూ రక్త దానం ప్రాణ దానంతో సమానమని, తలసేమియా బాధితులకు సమయానికి రక్తం ఎక్కించకపోతే ప్రాణాలు పోతాయని, ప్రజలు విరివిగా రక్త దానం చేసి తలసేమియా బాధితుల ప్రాణాలు కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుపతిరావు, అనూష, ఆనంద్, మదుపల్లి వెంకట్, మదుపల్లి వేణు, వేమిరెడ్డి బాలకోటారెడ్డి, మాగంటి సునీల్, శీలం చిన్నా రెడ్డి, గరిడేపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపురం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రూ. 5000 వేల ఆర్థిక సహాయం





ముదిగొండ సూర్య మేజర్ న్యూస్:- ముదిగొండ మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన దేపంగి వెంకయ్య ఇటీవలే అనారోగ్య కారణంగా పచ్చి వాతం వచ్చి మంచానికి గురైనాడు. వారి కుటుంబాన్ని వెంకటాపురం సిపిఎం పార్టీ నాయకులు పరామర్శించి, వెంకటాపురం సిపిఎం సభ్యులందరూ కలిసి ఆ కుటుంబాన్ని పరామర్శించి ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటున్న వెంకటాపురం సిపిఎం నాయకులకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు కందుల భాస్కరరావు బంక వెంకటేశ్వర్లు బంక సర్వయ్య కటారి హుస్సేన్ పందుల కనక రత్నం, కొండ్రు రమేష్,గంట శ్రీను,దేపంగి వెంకట్రాములు, బంక ఉపేందర్,నెమలి సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## పువ్వాడ నగర్‌లో ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి



రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్ నవంబర్ 19 రఘునాథపాలెం మండలం పువ్వాడ నగర్ గ్రామపంచాయతీ సెక్రటరీ నాగేశ్వరరావు డబుల్ బెడ్ రూమ్ వద్ద గ్రామపంచాయతీ సిబ్బంది గత వారం రోజులుగా గ్రామ సర్పంచ్ కాంపాటి లలిత, రవికుమార్, సయ్యద్ షఫీ ఈ సార్వత్రిక ఎన్నికలకు వచ్చే అధికారులకు ఓటర్లకు కావలసిన సదుపాయాలు అందజేస్తూ కలెక్టర్, ఎలక్షన్ కమిషనర్ ఆదేశాల మేరకు రఘునాథపాలెం మండలం ఆఫీసర్స్ చెప్పిన విధంగా ముందస్తుగా తగిన ఏర్పాట్లు ఎన్నికల బూత్ లో సీసీ కెమెరాలు అమర్చి కావలసిన సౌకర్యాలు పువ్వాడ నగర్ గ్రామ పెద్ద సయ్యద్ షఫీ దగ్గరుండి అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది.

# బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి సండ్ర విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటా ప్రచారం







కల్లూరు సూర్య న్యూస్ నవంబర్ (19) : మండల పరిధిలోని ఎర్ర బోయినపల్లి గ్రామంలో సత్తుపల్లి బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామ యూత్ పార్టీ నాయకులు పోట్రు ప్రవీణ్ గ్రామ సర్పంచ్ సింగిశాల పద్మ ప్రసాద్ ల ఆధ్వర్యంలో ఆదివారం ప్రతీ ఇంటికి వారు వెళ్లి సండ్ర గర్తు కారు కారు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో సండ్ర ను గెలిపించాలని వారు గ్రామంలో ఇంటింటా ప్రచారాన్ని ముమ్మరంగా చేశారు. ఎన్నికల సమయం సమీపిస్తుండటంతో వారు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. అనంతరం ప్రవీణ్, సర్పంచ్ పద్మ ప్రసాద్ లు మీడియాతో మాట్లాడుతూ, ఎక్కడికి వెళ్ళినా కూడా ప్రజలు సండ్ర కు బ్రహ్మ రధాలు పడుతున్నారని మళ్ళీ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేస్తారని, అందులో భాగంగా సత్తుపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా సండ్ర వెంకట వీరయ్య ప్రమాణ స్వీకారం చేయబోతున్నారని, ప్రవీణ్ తెలిపారు.సండ్ర విజయాన్ని ఎవరు ఆపలేరని, సండ్ర అంటే గిట్టిన వారు ఎన్నో మాటలు చెప్పుచున్నారని అట్టి మాయమాటలను నమ్మవద్దని ప్రవీణ్ తెలిపారు. సండ్ర విజయం నల్లేరుపై నడక వంటిదని ఆయన జోస్యం చెప్పారు . సండ్ర విజయాన్ని ఆపడం ఎవరు వల్ల కాదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సింగిశాల పద్మ ప్రసాద్, పోట్రు ప్రవీణ్,కిరణ్, పుసులూరి శ్రీనివాసరావు, గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, అభిమానులు,కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాకతీయ షుగర్ ఫ్యాక్టరీ క్రషింగ్ ప్రారంభోత్సవం





కల్లూరు సూర్య న్యూస్ నవంబర్ (19) : తిరువూరు వెళ్లే రోడ్డులో గల కాకతీయ షుగర్ ఫ్యాక్టరీ ఆదివారం క్రసింగ్ ను ప్రారంభోత్సవం చేశారు. 2023,24 సీజన్ కు సంబంధించి చెరుకు గాను గాడుటకు కర్మాగారం వైస్ ప్రెసిడెంట్ అయిన చల్లగుల్ల నాగేశ్వరరావు చేతుల మీదుగా ఈ ప్రశ్నను ప్రారంభించబడిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ, మేనేజ్మెంటు రైతులకు ఇచ్చే ప్రోత్సాహలను చెరుకుద్దరును ప్రకటించడం జరిగిందని వారు తెలిపారు. అందులో భాగంగా ఈ సంవత్సరము 2023, 2024 సీసనకు గాను చెఱకు 1,30,000 టన్నుల చ్చరకు గానుగ ఆడుటకు నిర్ణయించారని వారు అన్నారు. మన పాత జోను లైన అశ్వరావుపేట, వైరా ,కుడి, మధిర, ఎరుపాలెం, మండలాలు కల్లూరు కాకతీయ షుగర్ ఫ్యాక్టరీ కింద వాటిని కేటాయించినట్లు వారు తెలిపారు. రైతన్నలు అందరూ ఈ క్రింది ప్రోత్సాహాలను గమనించి, చెరకు అభివృద్ధికి అందులో భాగంగా ఫ్యాక్టరీ అభివృద్ధికి ప్రతి ఒక్క రైతు సహకరించాలని, వారికి విజ్ఞప్తి చేశారు. ఈ సంవత్సరము చెరకు ధర టన్నుకు రూ, 3200 ప్రకటించారని, 2023 24 సీజన్ చెఱకు నాటు రైతులకు 41/2 అడుగుల దూరం నాటిన రైతులకు ఒక ఎకరానికి రెండు టన్నుల విత్తనము ఉచితంగా ఇవ్వబడునని వారు తెలిపారు రవాణా చేసి జోన్ రైతులకు 55 కిలోమీటర్లు దూరం దాటిన తర్వాత ప్రతి టన్నుకు ప్రతి కిలోమీటర్లకు ఉచిత రవాణా సదుపాయం కలదని యాజమాన్యం తెలిపింది. ఈ కార్యక్రమంలో కర్మాగారం వైస్ ప్రెసిడెంట్ చల్లగుల్ల నాగేశ్వరరావు ,సివిల్ మేనేజర్ రఘునాధ బాబు ,అడ్వైజర్ నరసింహమూర్తి ,కాకతీయ షుగర్ ఫ్యాక్టరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారంలో బిజెపి అభ్యర్థి నంబూరి



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్... భారతీయ జనతా పార్టీ పెనుబల్లి మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.భారతీయ జనతా పార్టీ పెనుబల్లి మండల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం జనసేన పార్టీ బలపరిచిన భారతీయ జనతా పార్టీ సత్తుపల్లి అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నంబూరు రామలింగేశ్వర రావు తుమ్మలపల్లి, కొత్త కుప్పనగుంట్ల గ్రామాలలో గడపగడపకు తిరుగుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలు, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ మేనిఫెస్టో వివరిస్తూ తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి కాయమని ప్రభుత్వం ఏర్పడిన వెంటనే తక్షణమే వరి ధాన్యం మద్దతు ధర రూ 3,100 ఇస్తుందని, అర్హులైన పేద వారందరికీ డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు మంజూరు చేస్తామని తెలిపారు. బిజెపి పార్టీ గుర్తు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిందిగా నంబూరి కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొర్ర నరసింహారావు, జిల్లా అధికార ప్రతినిధి పటికల మధుసూదన్ రావు, మండల ప్రధాన కార్యదర్శి ఓరుగంటి రాము, ఎస్టీమ్ మండల అధ్యక్షుడు బానోతు రమేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య



## పువ్వాడ అజయ్ గెలుపే ధ్యేయంగా పువ్వాడ నగర్ లో విస్తృత ప్రచారం





**రఘునాథపాలెం-సూర్య మేజర్ న్యూస్....**

నవంబర్ 19 రఘునాథపాలెం మండలం పువ్వాడ ఉదయ్ కుమార్ నగర్ లో ఈనెల 30వ తారీకు జరగబోయే తెలంగాణ అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికల కోసం పువ్వాడ అజయ్ కుమార్ గెలుపే ధ్యేయంగా అహర్నిశలు కష్టపడుతూ ఓటర్లకు విజ్ఞప్తి చేస్తూ వారి బాధలు ఇబ్బందులను అడిగి తెలుసుకుంటూ వారికి అజయ్ అన్న గెలుపుకై దగ్గరవుతూ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్తు ఈసారి కారు గుర్తుకు ఓటువేసి అజయ్ అన్నను గెలిపించుకోవాలని బిఆర్ఎస్ పువ్వాడ ఉదయ్ కుమార్ నగర్ ఇన్చార్జ్ ఎస్ డి. షఫీ, కాంపాటి రవికుమార్ గడపగడపకు బిఆర్ఎస్ విస్తృత ప్రచారం చేశారు ఈ కార్యక్రమంలో కాంపాటి ప్రభుదాస్, గుర్రం మనోజ్, గొలుసుల నరసింహారావు, కే. రాంబాబు ప్రసాద్, విజయ్ పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## శరవేగంగా ఓటర్ స్లిప్పులు పంపిణీ



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఈ నెల 30 న జరగనున్న ఎన్నికల పోలింగ్ కు సంబంధించిన పోల్ స్లిప్పులను శరవేగంగా జరుగుతున్నాయి. ఆదివారం మండల కేంద్రంలో బూత్ లెవల్ అధికారి అప్పారావు ఇంటింటికి తిరిగి పంపిణీ చేస్తున్నారు.స్వయంగా ఓటర్ కు మాత్రమే స్లిప్పును అందించాలని ఆదేశించారు. ఈ మేరకు బీఎల్ వో లు ఇంటింటా తిరిగి అందిస్తున్నారు.వీటితో పాటు,ఎన్నికల సంఘం అందించిన కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ స్లిప్పుల పంపిణీ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. ఈ స్లిప్పుల పంపిణీ ని పాలేరు నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్ధి పసుమర్తి శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పోల్ స్లిప్పులను సకాలంలో అందించాలని కోరారు. ఓటర్లు లేరని పక్క ఇంటి వాళ్ల కి ఇవ్వద్దని సూచించారు. బీఎల్ వోలు స్వయంగా ఓటర్ల ను కలిసి అందించే ఏర్పాట్లు చేయాలని కోరారు.యుద్ధ ప్రాతిపదికన స్లిప్పులను పంపిణీ చేయాలని తెలియజేశారు.

## దివ్యాంగులకు ట్రైసైకిల్ అందజేత



**వైరాసూర్యమేజర్ న్యూస్:ః-**

దివ్యాంగుల అవసరాలు తీర్చడంలో , వారి యొక్క ఆర్థిక పరిస్థితిని గమనించి తమ వంతు కృషి చేస్తామని లైన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు అన్నారు గత కొన్ని సంవత్సరాలుగా క్లబ్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు వివిధ రకాలైన సేవలు అందించడం జరిగిందని భవిష్యత్తులో కూడా దానిని కొనసాగిస్తామని ఆయన తెలిపినారు మిట్టపల్లి నాగేశ్వరరావు అనురాధ గార్ల( దేవి జువెలరీ) పెళ్లిరోజును పురస్కరించుకొని లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జంకలగూడెం కు చెందిన మాట్లాడలేనటువంటి, నరాలు బలహీనతతో నడవలేక రోడ్లపై పాకుతున్న దివ్యాంగుడైన %ంఎ%. కమల్ కు ట్రై సైకిల్ అందించడమైనది. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేందర్ రావు, మిట్టపల్లి నాగేశ్వరరావు, అనురాధ కార్యదర్శి అబ్బూరి రమేష్ ,చింతోజు నాగేశ్వరరావు, కొల్లా రాంబాబు, కట్ల సురేష్,వైరా మండల %×%ఐఈడిఉపాధ్యాయులు రవికుమార్, నవీన్, ముస్తఫా తదితరులు పాల్గొనినారు.

# మన కష్టాలు తీరాలంటే ఇందిరమ్మ రాజ్యం రావాలి......

### -బీఆర్ఎస్, బిజెపి లాలూచి.....

### -ఎన్నికల ప్రచారంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి....



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**

నిరంకుశ పాలనకు ఇందిరమ్మ రాజ్యంకు జరుగుతున్న యుద్ధమని కాంగ్రెస్ పార్టీ పాలేరు నియోజకవర్గ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం కూసుమంచి మండలంలోని నాయకన్ గూడెం, రాజుపేట, రాజుపేట బజార్,తాళ్లగడ్డ తండా, ఈశ్వరామాదారం, మద్దివారిగూడెం, మందడి నరసయ్య గూడెం, మంగలి తండా, బికారి తండా, భగత్ వీడు, సోమ్లా తండా, సీతల తండా, పాలేరు, భోజ్య తండా, నాన్ తండా గ్రామాల్లో పొంగులేటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెచ్చుకున్న తెలంగాణ రాష్టంలో బోగాన్ని అనుభవిస్తుంది కెసిఆర్ కుటుంబమని, రాష్టాన్ని, ప్రజల సొమ్మును దోచుకొమని ఇవ్వలేదు కెసిఆర్ కి అన్నారు. మీరందరు బచ్చాగాళ్ళు కాంగ్రెస్ పార్టీ వచ్చి 150సంవత్సరాలు అవన్నీ మర్చిపోయి కాంగ్రెస్ పార్టీని విమర్శించే స్తాయి మీది కాదని విమర్శించారు. కట్టక కట్టక ఒక ప్రాజెక్ట్ కడితే ఒకటి క్రుంగిపోయింది, మరొకటి నెర్రెలు ఇచ్చింది,ఎందుకు కెసిఆర్ ను కేంద్రం అరెస్ట్ చేయలేదు, బీఆర్ఎస్ కు బిజెపికి ఉన్న లాలూచి ఏంటి లక్ష కోట్లల్లో మీకు వాటా ఇచ్చారా? అని ప్రశ్నించారు.మన కష్టాలు తీరాలంటే ఇందిరమ్మ రాజ్యం రావాలని,ఇందిరమ్మ రాజ్యం వచ్చిన వెంటనే నియోజకవర్గంలో యాదవ సోదరులు అప్పులు తెచ్చి డీడీలు కట్టిన యాదవులకు ఇంతవరకు గొర్రెలు పంపిణీ చేయలేదని,43వేల రూపాయల డీడీలు రెండు సంవత్సరాల క్రితం కట్టి మోసపోయిన నా యాదవ సోదరులందరికి మొదటిపనిగా వీళ్ళ ముక్కు పిండి,కట్టిన డబ్బులకు గొర్రెలు అందజేయడం జరుగుతుందని మీ శీనన్నగా భరోసా ఇస్తున్నానని పేర్కొన్నారు. అదేవిధంగా గ్యాస్ సిలిండర్ 500 కె ఇస్తామని, ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలు ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరం లోనే భర్తీ చేస్తామని అన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని కాదని మాయమాటలు నమ్మి కలవకుండా చంద్రశేఖర్ రావుకు రెండుసార్లు అధికారం ఇచ్చారు కానీ దళిత బంధు దళితులకు మూడెకరాల భూమి, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, నిరుద్యోగులకు ఉద్యోగాలు లాంటి వాగ్దానాలు తెలంగాణ ప్రజలకు ఇచ్చిన కేసీఆర్ వాటిని నిరబెట్టుకోలేదన్నారు. కల్వకుంట్ల కుటుంబంలో మాత్రం ఆరు రాజకీయ ఉద్యోగాలు వచ్చాయి తప్ప యువతకు ఒక్క ఉద్యోగం రాలేదని, యువతని రైతులను మహిళలను గిరిజలను మోసం చేశారని, కెసిఆర్ మోసం చేయనివారు ఎవరు లేరని, తెలంగాణ ప్రజలను మోసం చేసి మూడోసారి ముఖ్యమంత్రి కావాలని పగటి కలలు కంటున్నారని తెలిపారు. సిపిఐ పార్టీకూడా 119 నియోజకవర్గాల్లో మాకు మద్దతిస్తుందని ,షర్మిల స్వచ్ఛందంగా కేసీఆర్ పాలన రావద్దని కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలికారని షర్మిల కు కాంగ్రెస్ పార్టీ తరఫున తన తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈనెల 30 జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో మీ శ్రీనన్న గుర్తు హస్తం గుర్తు పై ఓటేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ ఆయన వెంట పీసీసీ నాయకులు రాయల నాగేశ్వరావు, జిల్లా నాయకురాలు స్వర్ణ కుమారి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మట్టే గురవయ్య, సీపీఐ నాయకులు మల్లేష్, సిపిఐ మండల కార్యదర్శి భూక్య నరసింహ, కూసుమంచి ఎంపీటీసి మాదాసు ఉపేందర్ రావు, ఈశ్వరమాదారం సర్పంచ్ ఎర్రబోలు సూర్యానారాయణ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు బజ్జురి వెంకట్ రెడ్డి, మంకేనా వాసు,బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి, నాగిరెడ్డి రమేష్ రెడ్డి,జూకూరి గోపాల్ రావు, రెల్ల వెంకట్ రెడ్డి ,పిర్యానాయక్ హాఫీజ్ వుద్దీన్,అంజి రెడ్డి,వీరారెడ్డి గొల్లపూడి వీరన్న, మందపల్లి కోటేశ్వరరావు, కొండ మైపాల్, లెనిన్, బర్మావతు రవి, తదితరులు పాల్గొన్నారు.

# పలు గ్రామాల్లో కందాళ విజయాన్ని ఆకాంక్షిస్తూ ఇంటింటా ప్రచారం

### -తండ్రి గెలుపు కోసం పలు మందిరాల్లో ప్రార్థన చేయించిన దీపిక

### - నాన్న కందాళ పాలేరులో అత్యధిక మెజార్టీతో గెలవడం ఖాయం

### -బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డి కుమార్తె దీపికా రెడ్డి





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండలం లోని ఆరేగూడెం,ఆచర్లగూడెం, కొరట్లగూడెం, నేలకొండపల్లి,కొత్త కొత్తూరు,చెర్వుమాధారం గ్రామాల్లోని పలు ప్రార్థన మందిరాలను సందర్శించి,ప్రతి ఒక్క ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ నా తండ్రి కందాళ ఉపేందర్ రెడ్డి కారు గుర్తు పై ఓటు వేసి అధిక మెజార్టీ గెలిపించాలని అభ్యర్థించిన కందాళ కుమార్తె దీపిక రెడ్డి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాలేరులో నాన్న గెలుపు కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కులం మతం లేకుండా అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచిన కందాలను గెలిపించాలని తెలియజేశారు. హిందువులు,ముస్లింలు క్రైస్తవులు,భేదం లేకుండా అన్ని వర్గాల ప్రజలను సమానంగా చూసే నాన్నను పాలేరులో రెండోసారి గెలిపించి అసెంబ్లీకి పంపాలని విజ్ఞప్తి చేశారు. నాన్న కందాళ గెలుపు ఖాయమని స్పష్టం చేశారు. అనంతరం పైనంపల్లి,బైరావునిపల్లి గ్రామాల్లో వివాహ వేడుకలకు హాజరై,నూతన దంపతులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వై చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య,నేలకొండపల్లి సొసైటీ చైర్మన్ కోటి సైదారెడ్డి,టిఆర్ఎస్ పార్టీ నాయకులు మరికంటి వేణుబాబు,పెద్దపాక వెంకటేశ్వర్లు,ఎస్.కె హుస్సేన్,పలువురు నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వస్తోంది

**– జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాసరావు**

**కల్లూరు సూర్య న్యూస్ నవంబర్ (19) :**
పట్టణం లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దేశ మాజీ తొలి మహిళా స్వర్గీయ మాజీ దేశ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని బారీ కేక్ కట్ చేసి అనంతరం జరిగిన మీడియా సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ మాట్లాడుతూ ,బీసీ వ్యతిరేక విధానాలతో బీసీలను వ్యూహాత్మకంగా అణిచివేస్తున్నబీ జే పీ, బిఆర్ఎస్ పార్టీలను వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలని, ఆయన కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అందులో భాగంగా గొర్రెలు, చేపలు వలలు ఇస్తూ , ఏదో బీసీ సమాజాన్ని ఉద్ధరిస్తున్నట్టు మాయ చేస్తున్న మాయల మరాఠీ కేసీఆర్ని గద్దెదించాలని, అన్నారు. స్థానిక సంస్థల్లో సత్తుపల్లి నియోజకవర్గంలో కనీసం 9 శాతం కూడా బీసీలకు అవకాశాలు రాలేదని, నామినేటెడ్ పదవుల్లో కూడా నియోజకవర్గంలో బీసీలకు సరైన స్థానం దొరకలేదని, అన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో బీసీలు సంఘటితమై సరైన బుద్ధి చెప్పాలని కోరారు. జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో బీసీ సంక్షేమ సంఘం సంపూర్ణ మద్దతుని కాంగ్రెస్ పార్టీకి ఇస్తున్నామని ,జాతీయస్థాయిలో బీసీ జనగణ చేపడతానని, 34 శాతం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పిస్తానని ,రాహుల్ గాంధీ ఇచ్చిన పిలుపు మేరకు బీసీ సంఘం కాంగ్రెస్కు వర్తిస్తుందని, వివరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా వర్కింగ్ అధ్యక్షులు లింగనబోయిన పుల్లారావు , కాంగ్రెస్పార్టీ నాయకులు పసుమర్తి చంద్రావు ,తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు కాకర్ల రంగారావు, పిసిసి కార్యదర్శి సోమచంద్రశేఖర్ , ఎస్టి రాష్ట్ర కార్యదర్శి భూక్య శివకుమార్ మండల నాయకులు ఏనుగు



సత్యంబాబు, ప్రభాకర్ చౌదరి , అన్నం రాజు , విజయరావు, పసుపులేటి శ్రీనివాసరావు, దండు రాములు , భానోతు పంతులు, మండల అధ్యక్షులు బ్రహ్మ రెడ్డి మహిళా విభాగం మండల అధ్యక్షులు శ్రీలత, నాయకులు బీసీ సెల్ గోస్, వెంకటకృష్ణ, మండల కార్యదర్శి నరసింహ రెడ్డి , బీసీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బూడిద రామకృష్ణ , యువజన విభాగం నాయకులు పరిమి భరత్ , మరిదు ప్రసాద్ , శ్రీరామ్ , యాదవ్ , మునిగంటి నరసింహారావు , వెంకటేశ్వరరావు, కోలా సత్యం, తిప్పారెడ్డి రామ నరసింహారావు, తిప్పారెడ్డి నరసింహారావు , గంధం చిరంజీవి , నగేష్, దామాల రాజు బయలు కాంతారావు జమాల్ షరీఫ్ బుక్క కృష్ణ సేలం నాగిరెడ్డితదితరులు పాల్గొన్నారు.

# బహుజనులనే గెలిపిద్దాం..... సమాజాన్ని మారుద్దాం....



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**
ఈ నెల 30 వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బిఎస్పీ అభ్యర్థిని గెలిపించి, సమాజమార్పుకు నాంది పలుకుదామని జిల్లా నాయకులు అల్లిక వెంకట రమణ అన్నారు. ఆదివారం జీళ్లచెరువు, పాలేరు గ్రామాలలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆమే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్, తెలుగుదేశం, బీఆర్ఎస్ పార్టీలు ఎవరూ అధికారంలోకి వచ్చిన అగ్రకులాల భావజాలంతో పని చేస్తూ వారి ప్రయోజనాలు మాత్రమే కాపాడుతున్నారని విమర్శించారు. బహుజనులకు తగిన న్యాయం జరగాలంటే బిఎస్పీ అభ్యర్థి అల్లిక వెంకటేశ్వర్ రావు ఏనుగు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం బహుజన జిల్లా మహిళా కన్వీనర్ ఉప్పల మంజుల భోజనం మహిళలు యువకులు పాల్గొన్నారు.

# రాజపేటలో 30 కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరిక.....



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**
కాంగ్రెస్ పార్టీ పాలేరు అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం రాజుపేట గ్రామంలో 30 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పొంగులేటి వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు రేలా వెంకట్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, లార్డెన్, సబ్బు నాగయ్య,ధరావత్ హేమంత్,ఉదయ్ కుమార్ పాల్గొన్నారు...

# కొంగర క్రాస్రోడ్డు చెకోపోస్టులను ఆకస్మికంగా తనిఖీ

**–సరిహద్దు దాటి ఏ ఒక్కటి రావద్దు తనిఖీలలో నిర్లక్ష్యం చేయవద్దు**

**–కేంద్ర పరిశీలకులు,డీఐజీ బ్రిజేష్కుమార్ రాయ్**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
సరిహద్దు దాటి మద్యం, నగదు, ఇతరత్రా పంపిణీ చేసే వస్తువులు ఏ ఒక్కటి కూడ తెలంగాణ లోకి రావద్దని కేంద్ర పరిశీలకులు,డీఐజీ బ్రిజేష్ కుమార్ రాయ్ అన్నారు. ఖమ్మం జిల్లా,నేలకొండపల్లి మండలం లోని రాష్ట్ర, జిల్లా సరిహద్దు చెకోపోస్టులను ఆదివారం తనిఖీ చేశారు. పైనంపల్లి,కొంగర క్రాస్రోడ్డు చెకోపోస్టులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది కి పలు సూచనలు చేశారు. అనంతరం నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. పోలీస్ అధికారులతో ప్రత్యేకంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. కూసుమంచి సర్కిల్ లోని శాంతిభద్రతల గురించి అడిగి తెలుసుకున్నారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉండొద్దని –సూచించారు. సమస్యాత్మక గ్రామాల గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర,జిల్లా సరిహద్దు చెక్పోస్టుల వద్ద నిగా మరింత పెంచమన్నారు. ప్రతి వాహనమును క్షుణంగా తనిఖీ చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. నిరంతరం అప్రమత్తంగా ఉండి తనిఖీలు చేస్తున్నారని పేర్కొన్నారు. సమస్య ఆత్మక గ్రామాల్లో ప్రత్యేక భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట కూసుమంచి సీఐకే జితేందర్,నేలకొండపల్లి సబ్ ఇన్స్పెక్టర్ బి సతీష్,ఏఎస్ఐ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వైరా సిపిఎం అభ్యర్థి భూక్యా వీర భద్రంకు"మా ఊరు మా మేనిఫెస్టో"



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి నవంబర్ 19)బొగ్గు గనుల పుట్టినిల్లు సింగరేణి (కారేపల్లి) గ్రామ అభివఅద్ధిని కోరుతూ సామాజిక కార్యకర్త ఇందుర్తి సురేందర్‌రెడ్డి "మా ఊరు మా మేనిఫెస్టో" పేరుతో రూపొందించిన కరపత్రాన్ని కారేపల్లి మండల పర్యటనకు వచ్చిన వైరా నియోజకవర్గ సీపీఎం ఆభ్యర్థి భూక్యా వీరభద్రంకు అందజేశారు. బొగ్గు గనుల పుట్టినిల్లుగా సమస్యలతో సతమతమవుతుందని ఎమ్మెల్యేగా ఎన్నికైతే సింగరేణి గ్రామంను పూర్తిస్థాయిలో అభివఅద్ధి పరిచేందుకు నూతన ప్రభుత్వం దఅష్టికి తీసుకెళ్లాలని సురేందర్‌రెడ్డి కోరారు. దీనిపై స్పందించిన భూక్యా వీరభద్రం సింగరేణి కాలరీస్,మాధారం డోలమైట్ ప్రభావిత ప్రాంతాల సమస్యలపై సీపీఎం పోరాటాలు చేసిందన్నారు. నిర్వాసితులకు ఉద్యోగాలతో పాటు మండల కేంద్రమైన సింగరేణికి సీఎస్ఆర్,షేఫ్ నిధులు రాబట్టటానికి చేసిన పోరాటంలో సీపీఎం ముఖ్యభూమిక పోషించిదని గుర్తు చేశారు. సింగరేణి గ్రామానికి సంబంధించిన పది అంశాలతో కూడిన మా ఊరు మా మేనిఫెస్టోను పూర్తి న్యాయసమ్మతమైనదని దీనిని అమలు చేయటానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఉసిరికాయలపల్లి సర్పంచ్ బానోత్ బన్సీలాల్ సీపీఎం నాయకులు మూడ్ శోభన్, మెరుగు సత్యనారాయణ, కొండెబోయిన నాగేశ్వరరావు, కే.నరేంద్ర,భాగం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పంతుల్‌నాయక్‌తండా వాసులు కాంగ్రెస్‌లో చేరిక..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి నవంబర్ 19)మండలం పంతుల్‌నాయక్‌తండాకు చెందిన పలు కుటుంబాలకు చెందిన వారు ఆదివారం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఖమ్మంలోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి స్వాగతం పలికారు. ఈసందర్భంగా మాజీ ఎంపీ పొంగులేటి మాట్లాడుతూ కాంగ్రెస్‌లో చేరిన వారికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ గెలుపు బాధ్యతను భుజాలపై వేసుకోవాలని కార్యకర్తలను కోరారు. ఈకార్యక్రమంలో గుగులోత్ శ్రీను,సపావట్ నాగులు,బండారు నాగేశ్వరరావు,తేజావత్ రంగ్యా, ఎస్కె. సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి.... అభివృద్ధిని చూపిస్తా...

-భట్టి విక్రమార్క గెలుపు తన రాజకీయ లబ్ధి కోసం
నా గెలుపు మధిర ప్రజల కోసం
-ఎర్రుపాలెం మండల వ్యాప్తంగా కోట్లాది రూపాయల
అభివృద్ధి పనులను పూర్తి చేసా
- రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, షాదీ
ముభారక్, ఆసరా పెన్షన్లు ప్రతి ఇంటికి అందించిన
ఏకైక నాయకుడు కెసిఆర్
- నిరంతర విద్యుత్ కావాలన్నా, రైతన్నలకు ఉచిత
విద్యుత్ రావాలన్న మళ్లీ కారు గుర్తుపై ఓటు వేసి
కేసీఆర్ ని గెలిపించాలి
- ఎన్నికల ప్రచారంలో టిడిపి జెండాలతో మద్దతు
ప్రకటించిన తెలుగు తమ్ముళ్లు
- ప్రచారంలో గ్రామ, గ్రామంలో కదం తొక్కిన
గులాబీ దళం బ్రహ్మరథం పట్టిన గ్రామస్తులు
- ఎర్రుపాలెం మండలం ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర
వితనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు
తో కలిసి పాల్గొన్న బిఆర్ఎస్ మధిర నియోజకవర్గ
ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజ్

మధిర /ఎర్రుపాలెం: (సూర్య మేజర్ న్యూస్)

కారు గుర్తుపై ఓటేసి మధిర ప్రజలు ఒక్క అవకాశం ఇవ్వాలని బీఆర్ఎస్ పార్టీ మధిర అసెంబ్లీ అభ్యర్థి లింగాల కమల్ రాజ్ ఓటర్లను కోరారు. ఆదివారం ఎర్రుపాలెం మండలం వివిధ గ్రామంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... భట్టి విక్రమార్క గెలుపు తన రాజకీయ లబ్ధి కోసమని నా గెలుపు మధిర ప్రజల కోసం అన్నారు. మధిర ప్రజల కన్నా హైదరాబాదు రాజకీయాలే భట్టి విక్రమార్క గారికి ముఖ్యమని అందుకే ఆయన గారిని ఇక హైదరాబాద్ కే పరిమితం చేద్దామన్నారు. ఎర్రుపాలెం మండల వ్యాప్తంగా బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు పూర్తి చేసుకున్నామన్నారు. నిరంతర విద్యుత్తు సరఫరా కావాలన్నా రైతన్నలకు ఉచిత విద్యుత్ రావాలన్న మళ్లీ కారు గుర్తుపై ఓటేసి కేసిఆర్ ని గెలిపించాలన్నారు. రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఆసరా పెన్షన్లు ప్రతి ఇంటికి అందించిన ఏకైక నాయకుడు కేసీఆర్ ని తిరిగి మళ్లీ అధికారంలోకి రాగానే మహిళలకు సౌభాగ్య లక్ష్మీ పథకం కింద రూ.3000 వేల రూపాయలు జీవన భృతితో పాటుగా రూ.400 రూపాయలకే గ్యాస్ సిలిండర్లు అందిస్తామన్నారు.. ప్రచార కార్యక్రమంలో టిడిపి జెండాలతో తెలుగు తమ్ముళ్లు పాల్గొని లింగాల కమల్ రాజు కి మద్దతు ప్రకటించారు.

**ఈనెల 21 వ తేదీన జరగబోయే బిఆర్ఎస్ ఆశీర్వాద సభకు వేలాదిగా తరలిరండి... లింగాల కమల్ రాజ్**

ఎర్రుపాలెం మండలంలో ఆదివార నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మధిర నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి లింగాల కమల్ రాజ్ మాట్లాడుతూ.... ఈనెల 21వ తారీఖున మధిరలో జరగబోయే బిఆర్ఎస్ పార్టీ ఆశీర్వాద సభకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ వస్తున్నారని ఈ సభను నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.





ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చావ రామకృష్ణ,మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పంబి శివ, ఎంపీపీ దేవరకొండ శిరీష జడ్పిటిసి శీలం కవిత, వైస్ ఎంపిపి రామకోటేశ్వరరావు, సర్పంచుల సంఘ అధ్యక్షుడు మొగిలి అప్పారావు, మండల రైతు సమన్వయ కన్వీనర్ బాల రాఘవరెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ చైర్మన్లు అనుమోలు సాంబశివరావు, మూల్పూరి శ్రీనివాసరావు, శెట్టిపల్లి మదన్మోహన్ రెడ్డి, ఉడుముల మధుసూదన్ రెడ్డి, మీడియా ఇన్చార్జ్ తాలూరి హరీష్, ఎంపీటీసీలు సంక్రాంతి కృష్ణారావు, సగ్గుర్తి కిషోర్, కుడుముల మల్లికార్జున్ రెడ్డి, నరసయ్య, సర్పంచులు కోటా శ్రీనివాసరావు, పురుషోత్తం రాజు, రేణుక,టిఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు శిరీష, మండల నాయకులు యన్నంసత్యనారాయణ రెడ్డి,నీలం రవికుమార్, వీసం శ్రీనివాసరావు, తల్లపురెడ్డి రామిరెడ్డి,గుర్రాల పుల్లారెడ్డి, భాస్కర్,శీలం నరేందర్ రెడ్డి, సుధీర్,ప్రశాంత్, రవి,వివిధ గ్రామాల అధ్యక్ష, కార్యదర్శులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## బోటి తండాలో పురుగుమందు త్రాగి వ్యక్తి మృతి

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి నవంబర్ 19)లో పురుగుమందు త్రాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన సింగరేణి మండలం బోటితండా ఆదివారం చోటుచేసుకుంది.కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.బోటితండాకు చెందిన గుగులోత్ సైదులు(27) అవివాహితుడు.అతని మనసికస్థితి సరిగా ఉండటం లేదు. దీంతో జీవితంపై విరక్తి చెంది శనివారం పురుగుమందు త్రాగి రోడ్డుపై పడి ఉన్నాడు. స్పృహ లేకుండా రోడ్డుపై పడి ఉన్న సైదులును చూచిన గ్రామస్తులు కుటుంబ సభ్యులకు కబురు చేయటంతో వారు ఖమ్మం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతి కుటుంబసభ్యులు పిర్యాదు మేరకు కారేపల్లిఎస్సై పుష్పాల రామారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మీ ఇంటి బిడ్డగా వస్తున్న ఆశీర్వదించండి

**- జనసేన అభ్యర్థి సంపత్ నాయక్**



**ఏన్కూర్ సూర్య మెజర్ న్యూస్):** ఏన్కూరు మండలంలో బిజెపి బలపరిచిన జన సేన పార్టీ అభ్యర్థి శ్రీ డా. సంపత్ నాయక్ పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా గడప గడపకు తిరుగుతూ, వివిధ సామాజిక వర్గాల ప్రజలను కలుస్తూ, వారి సమస్యలు తెలుసుకుంటూ, కష్టం అన్న ప్రతీ ఒక్కరికీ భరోసానిస్తూ ముందుకు సాగుతున్నారు. వెళ్లిన ప్రతి చోట ప్రజలు ఘన స్వాగతం పలుకుతున్నారు. ఈ సందర్భంగా సంపత్ నాయక్ మాట్లాడుతూ జనసేన బిజెపి ప్రభుత్వ ఏర్పాటు ప్రస్తుత రాష్ట్ర పరిస్థితులకు ఎంతో అవసరమని "గ్లాస్ గుర్తు" కి మీ అమూల్యమైన ఓటు వేసి తనను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన, బిజెపి ముఖ్య నాయకులు,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వారంటీ లేని పార్టీకి ఓటేస్తే కష్టాలే..సంక్షేమం బిఆర్ఎస్ తోనే సాధ్యం.. ఎంపీ నామ

**ఏన్కూరు సూర్య మేజర్ న్యూస్):**







ఓట్ల కోసం మాయ మాటలు చెబుతున్న వారంటీ లేని కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే కష్టాల పాలవుతారని ఎంపీ నామా నాగేశ్వరరావు తెలియజేశారు. ఆదివారం నాడు ఏన్కూర్ మండలంలోని టిఎల్ పేట,కేసుపల్లి, లచ్చగూడెం, శ్రీరామ గిరి, ఆరికాయలపాడు, కోదండరాంపురం,బిఆర్ పురం, పీకే బంజర్ గ్రామాల్లో వైరా నియోజకవర్గ బిఆర్ఎస్అభ్యర్థి భానోత్ మదర్ లాల్ ప్రచారం నిర్వహించి ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని వివరించారు. కేసుపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రచారంలో ఎంపీ నామా నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ 50 ఏళ్లుపాలించిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఏం చేసిందన్నారు. ఓట్ల కోసం దొంగ హామీలు, 6 గ్యారంటీలు 60 గ్యారంటీలని అసత్యపు ప్రచారాలు చేస్తున్నారన్నారు. అధికారంలో ఉన్న రాజస్థాన్, ఛత్తీస్గఢ్, కర్ణాటక రాష్ట్రాల్లో ఆరు గ్యారెంటీలు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు.

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రపంచంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారన్నారు.కాంగ్రెస్ పార్టీకి దమ్ముంటే అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో 4000 రూపాయల పింఛన్ వెంటనే అమలు చేయాలన్నారు. తెలంగాణలో అమలవుతున్న బిసి బంధు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతుబంధు, రైతు బీమా, దళిత బంధు, కేసీఆర్ కిట్టు లాంటి పథకాలను అక్కడ అమలు చేయాలన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపికి మరోసారి గుణపాఠం చెప్పాలన్నారు. రానున్నఅసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలన్నారు.ముఖ్యమంత్రిగా మూడోసారి కేసీఆర్ గెలవడం ఖాయమని, మీ అమూల్యమైన ఓటు బానోత్ మదన్ లాల్ కు వేసి వైరా లో సైతం గులాబీ జెండా ఎగురవేయాలి అన్నారు. బానోత్ మదన్లాల్ మాట్లాడుతూ.. మీ బిడ్డను నన్ను ఆశీర్వదించాలని గత పది సంవత్సరాల నుండి మీలో ఒక్కడిగా ఉన్నానని, కొత్త వ్యక్తులు వచ్చి చెప్పే మాయమాటలను నమ్మవద్దని,వారు ఎన్నికల అప్పుడే ఉంటారని ఆ తర్వాత మొహం చాటేస్తారని అన్నారు. నన్ను గెలిపించే బాధ్యత మీది. మీ గ్రామాలను అభివృద్ధి చేసే బాధ్యత నాది అని అన్నారు. అనంతరం పలు కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారిని మదన్ లాల్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బాదావత్ బుజ్జి, దిశా కమిటీ సభ్యులు బాదావత్ బాలాజీ, మండల పార్టీ అధ్యక్షుడు బానోత్ సురేష్ నాయక్, వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, ఎండ్రాది మోహన్ రావు,నామా వెంకయ్య, పూర్ణ కంటి నాగరాజు, పోన్న%శీ% హరికృష్ణ, మల్లెంపాటి మాధవరావు, సరోజిని, కోపెల రామారావు, కొనకంచి వెంకటేశ్వర్లు, భూక్య బాలాజీ, పటాన్ జలాల్ ఖాన్, చిట్టి మోతుల నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదరించండి... కేసిఆర్ ఆశీస్సులతో అభివృద్ధి చేస్తా...

### - ప్రచారంలో పాలేరు బిఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డి
### - పొంగులేటి పై ఘాటైన విమర్శలు
### -పాలేరు నియోజకవర్గాలు దళితులందరికీ దళితబంధు ఇచ్చే బాధ్యత నాది....



**సూర్య మేజర్ న్యూస్ ఖమ్మం రూరల్**

మన ఊరికి మన నియోజకవర్గానికి సంబంధం లేని వ్యక్తి అహంకారంతో పాలేరు ప్రజల ఆత్మగౌరాన్ని కొనాలని చూస్తున్నారని బిఆర్ఎస్ పాలేరు అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉద్దేశించి ఘాటైన విమర్శలు చేశారు. ఆదివారం ఖమ్మం రూరల్ మండలంలోని శ్రీరాంనగర్, మారుతినగర్, నరసింహపురం, వల్యాతండా, రేకులతండా, ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. నా దగ్గర కొందరు కోట్ల రూపాయలు ఉన్నాయంటూ విమర్శలు చేసే వ్యక్తికి సంబంధించిన నోట్ల రూపాయలు డబ్బులు తాజాగా పట్టుకున్నారు. ఆ డబ్బులు అహంకారంతో తనపై తప్పుడు నిందలు మోపుతున్నాడని ప్రజలు గమనించి ఉండాలని విజ్ఞప్తి చేశారు. తనపై కాకుండా ప్రజల సైతం చులకన భావంతో మాట్లాడుతున్నారు. ఇంత అహంకారమైర వ్యాఖ్యలు మంచివేనా? అంటూ ప్రజలను ప్రశ్నించారు కాబట్టి ప్రజలు ఆలోచించి నిరంతరం నా ప్రజల కోసం పరితపించే మీ బిడ్డనైన నన్ను ఆశీర్వదించాలన్నారు బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడినంతరం నా పాలేరు నియోజకవర్గం దళితులందరికీ ఇచ్చే బాధ్యత తనదన్నారు. సీఎం కేసీఆర్ ఏ రాష్ట్రంలో లేని అనేక సంక్షేమ పథకాలు తెచ్చిన ఘనత పనిచేస్తూ వారికి ఆదర్శంగా నిలిచారన్నారు. కాంగ్రెస్ వాళ్లు ఒక ఛాన్స్ ఇవ్వాలంటున్నారని నిరంతరంగా ప్రభుత్వంలో ఉండే అప్పుడు ఎందుకు చేయలేదన్నారు. 2014 ముందు అప్పుడు తెలంగాణ ఎలా ఉందో మీ కళ్ళ ముందు ఉందన్నారు. 30న తేదీల్లో జరిగే పోలింగ్ లో కారు గుర్తుపై ఓటు వేసి మంచి చేసే మీ ప్రభుత్వానికి బాసటగా నింపాలని ప్రజలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బెల్లం జడ్పిటిసి యండపల్లి వరప్రసాద్ సూడా డైరెక్టర్ గూడ సంజీవరెడ్డి ఎన్నికల సమన్వయకర్త బానోతు చంద్రావతి చైర్మన్ మట్టా వెంకటేశ్వర్రావు సొసైటీ చైర్మన్ లక్ష్మణ్ షేక్ మైబేలిసాబ్ వెంపటి ఉపేందర్ గరుడ రమేష్ రామిశెట్టి రమేష్ నారపాటి రమేష్ షేక్ రఫీ తదితరులు పాల్గొన్నారు...

# ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనం

### - పాల్గొన్న మట్టా దంపతులు



**సత్తుపల్లి టౌన్ సూర్య న్యూస్.**

స్థానిక ఆర్యవైశ్య కళ్యాణమండపంలో ఆదివారం ఆర్యవైశ్య ఆత్మీయ సమావేశ కార్యక్రమం నిర్వహించినారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ,సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ని డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొన్నారు. ఆర్యవైశ్యుల పూజా కార్యక్రమాల అనంతరం సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ని డాక్టర్ మట్టా రాగమయి పరిచయ వేదిక కార్యక్రమం జరిగింది. ఈ సమావేశం లో సత్తుపల్లి పట్టణ, మండలం ఆర్యవైశ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. మట్టా కుటుంబం రాజకీయ, సేవా కార్యక్రమాలు గురించి పలువురు మాట్లాడటం జరిగింది నేటి రాజకీయాల్లో డబ్బు కోసం రోజుకో పార్టీ మారుతున్న రోజుల్లో కూడా వున్న ఆస్తులు సైతం అమ్మి రాజకీయాలు, సేవా కార్యక్రమాలు చేస్తున్న మట్టా కుటుంబానికి మద్దతు తెలిపి కాంగ్రెస్ పార్టీ ని గెలిపించాలి అని డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కి మద్దతు తెలుపుతూ, పలువురిని మద్దతు కోరిన ఆర్యవైశ్యులు. ఈ కార్యక్రమం లో ఆర్యవైశ్య పెద్దలు వందనపు సత్యనారాయణ, కొత్తూరు ప్రభాకర్ రావు,గుండు ఉమా మహేశ్వర రావు,గంగిశెట్టి జగదీశ్,మోరీశెట్టి సాంబశివరావు,గుడిమెట్ల గాంధీ,కృష్ణ ప్రసాద్, సోమిశెట్టి శ్రీధర్,రతికంటి సత్తిబాబు,గంగిశెట్టి సాంబశివరావు, గంగిశెట్టి ప్రసాద్,కొత్తూరు కోటేశ్వరరావు,అడపా లక్ష్మి తులసి, జయవరపు శారదా,చావ్వ రాణి,పురుషోత్తం, మల్లూరి దిలీప్, నాని మరియు మహిళలు, ఆర్యవైశ్య లు పాల్గొన్నారు.

---

# మహిళలారా మేల్కొండి... దొరల పాలనను తరిమికొట్టండి

### -డాక్టర్ మట్టా రాగమయి





**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

మహిళా మణులు మేల్కొని, దొరల పాలనను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు కాంగ్రెస్ పార్టీ నాయకురాలు డా. మట్టా రాగమయి దయానంద్. ఆదివారం మండల పరిధిలోని బుగ్గపాడు గ్రామంలో కాంగ్రెస్, సిపిఐ ,తెలుగుదేశం , వైఎస్ఆర్ టీపీ పార్టీలు బలపరిచిన అభ్యర్థిని డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.గ్రామంలోని దుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేదమంత్రాలతో దీవించి ,అమ్మవారి కుంకుమను అందజేశారు.ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ని ప్రజలందరు ఆశీర్వాదించాలని, మీ అమూల్యమైన ఓటును హస్తం గుర్తుపై వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు, కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీ పథకాలను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఓ మహిళగా మీ కష్టాలు నాకు తెలుసని, తాను విజయం సాధించిన అనంతరం మరలా మీ ముందుకు వస్తానన్నారు. సేవి పరమావధిగా తమ కుటుంబం పనిచేస్తుందని తెలిపారు.ప్రచారంలో కాంగ్రెస్ , సిపిఐ ,తెలుగుదేశం, వైఎస్ఆర్ టిపి పార్టీల నాయకులు,కార్యకర్తలు అబి .మానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# జనసేన అభ్యర్థి మిరియాల రామకృష్ణ గెలుపు కై బి.జె.పి నేతల ముమ్మర ప్రచారం




**ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్)**

ఖమ్మం నియోజకవర్గం బిజెపి బలపరిచిన జనసేన అభ్యర్థి మిర్యాల రామకృష్ణ గెలుపుకై బిజెపి జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ ఖమ్మం నగరంలోని ప్రధాన కూడళ్లలో ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సామాజిక న్యాయం బిజెపితోనే సాధ్యమని, బిజెపి పథకాలు ప్రజలను ఆకర్షించే విధంగా ఉన్నాయని జనసేన అభ్యర్థిని అత్యధిక మెజారిటీ గెలిపించాలని కోరారు జనసేన అభ్యర్థి మిర్యాల రామకృష్ణ మాట్లాడుతూ ఖమ్మం నియోజకవర్గం లో జనసేన అభ్యర్థిని గెలిపించాలని కోరారు.

# రాజేశ్వరపురంలో పొంగులేటి విజయాన్ని ఆకాంక్షిస్తూ ఇంటింటా ప్రచారం

### -హస్తం గుర్తుకు ఓటెయ్యండి కాంగ్రెస్ ను గెలిపించండి
### -రాష్ట్రంలో ఆరు గ్యారెంటీ కార్డులు అమల్లో భాగస్వాములు కండి
### -కాంగ్రెస్ పార్టీ పాలేరు అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భార్య మాధురి



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల పరిధిలోని రాజేశ్వరపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో పాలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డిని గెలిపించాలని ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న పొంగిలేటి సతీమణి మాధురి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ కార్డులు రాష్ట్రంలో అమలు కావాలంటే కాంగ్రెస్ హస్తం గుర్తుపై ఓటు వేసి పొంగులేటిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని వెల్లడించారు.పొంగులేటి ని గెలిపించేందుకు ప్రజలు ఎదురుచూస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వజ్జా రమ్య,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నెల్లూరి.భద్రయ్య,సొసైటీ చైర్మన్ తన్నీరు కృష్ణమూర్తి,మాజీ సర్పంచ్ నరసయ్య,నాయకులు బచ్చలకూరి నాగరాజు,తాటికొండ రవి, బాలాజీ,పుసులూరి శారద, ఎడవల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# పోటా, పోటీ ప్రచారాలు

**-అడు,గడుగునా ఆత్మీయ సమ్మేళనాలు**
**- మా మద్దతు మీకంటే మీకంటూ హామీలు**
**- ప్రజల నాడి అర్థంకాక తలలు పట్టుకుంటున్న మేధావులు**



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

రోజు రోజుకు పోలింగ్ టైం దగ్గరవుతుండడంతో పోటీలో ఉన్న అభ్యర్థులలో,వారి శిబిరాల్లో ఆందోళన మొదలవుతుంది. పోటా, పోటీ ప్రచారాలు చేసుకుంటూ ఎన్నికల వేడిని రాజేస్తున్నారు. ఈ నేపథ్యంలో పలు కుల సంఘాలు, యూనియన్ల నాయకులు మేమేం తక్కువ తినలేదు అంటూ ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తూ మా మద్దతు మీకే అంటే ,మీకే అంటూ నాయకుల కంటే ముందే హామీలు గుప్పిస్తున్నారు. అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్యలో పోటీ తీవ్రతరం దాల్చడం, మద్దతు తెలుపుతున్న వారంతా తమకే ఓటు వేస్తారా, లేక మద్దతుతోనే మాయ చేస్తారా అంటూ చర్చించుకుంటున్నారు. ప్రజల నాడిని అర్థం చేసుకోలేని విశ్లేషకులు ఇవేం ఎన్నికలు రా బాబు అంటూ తలలు పట్టుకుంటున్నారు. ప్రతి ప్రచార రథం వెనక తండోప,తండాలుగా ప్రజలు తరలిరావడం, జేజేలు కొడుతుండడం, ఒకే ముఖాలు పలుచోట్ల ప్రత్యక్షమవుతుండడంతో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఎవరు గెలుస్తారో, ఏ పార్టీకి ఎన్ని ఓట్లు పడతాయో, ఈ గ్రామాలు ఏఏ పార్టీకి బలాన్నిస్తాయో తెలియక తిక్క మొక పడుతూనే వారికి తోచిన లెక్కలు వారు వేసుకుంటూ, పిలిచిన ప్రతి ఒక్కరిని గౌరవిస్తూ, సహనాన్ని ప్రదర్శిస్తూ నాయకులు ప్రచారాన్ని చేసుకుంటున్నారు. చూడాలి మరి ప్రజా క్షేత్రంలో, ఎవరు ప్రజా బలాన్ని పొంది విజేతలవుతారో.

## అభివృద్ధిని చూడండి, ఆదరించండి

**- శాసనసభ్యులు సండ్ర**



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

గత పదిహేనేండ్లుగా సత్తుపల్లిని అభివృద్ధి పథంలో నడిపించానని, పట్టణంలో వంద పడకల ఆసుపత్రి, నూతన గ్రంథాలయం, అంబేద్కర్ ఆడిటోరియ%శ%ను నిర్మించుకుంటున్నామని,ముస్లీం సోదరులకు షాదీఖానా ,క్రైస్తవ సోదరులకు క్రిస్టియన్ భవన్, రజకులకు ఐలమ్మ భవన్ తదితరాలు మీ కళ్ళముందే నిర్మాణంలో ఉన్నాయని అభివృద్ధిని చూసి ఆదరించాలన్నారు సండ్ర. ఆదివారం పట్టణంలోని పలు వార్డులలో ప్రచారం నిర్వహించారు శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య. ఈ సందర్భంగా ప్రజెంట్ కలుసుకొని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.గతంలో నాకంటే ముందు ఎమ్మెల్యేలుగా పని చేసిన వాళ్లను కలవాలంటే అపాయింట్మెంట్లు అవసరం ఉండేదని,నేనొచ్చాక నన్ను కలవడానికి ఎవరి అనుమతి అవసరంలేదని నేరుగా ప్రజలకి అందుబాటులో ఉన్నానన్నారు. సత్తుపల్లి ప్రజలకు నేనేంటో తెలుసని.నేను చేసిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటేయాలని,సోషల్ మీడియా లో వచ్చే అసత్య ప్రచారాలను నమ్మొద్దని.నేను ఎప్పుడు కూడా నియోజకవర్గంలో పదవిని అడ్డుపెట్టుకుని కేసులు పెట్టలేదని..వేదింపులకు గురి చేయలేదన్నారు.ఓటేసే ముందు ఆలోచించి,రాష్ట్ర భవిష్యత్తు, నియోజకవర్గ భవిష్యత్తు కోసం ఓటు వెయ్యాలన్నారు.పది రోజులు నాకోసం ఆలోచిస్తే, వచ్చే ఐదేండ్లు మీకోసం మీసేవకుడిగా పని చేస్తానన్నారు.

# ఎమ్మెల్యేగా కాదు మీ ఇంటి పెద్దకొడుకుగా సేవ చేస్తా - సండ్ర

**- తాపీ యూనియన్ ఆత్మీయ సమ్మేళనం**
**-పాల్గొన్న సండ్ర, సంభాని**



**సత్తుపల్లి టౌన్ సూర్య న్యూస్.**

తాపీ యూనియన్ ఆత్మీయ సమ్మేళనం ఆదివారం స్థానిక తాపీ యూనియన్ ఆఫీస్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య , మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సండ్ర వెంకటవీరయ్య మాట్లాడుతూ మీకు ఎమ్మెల్యేగా కాదు మీ ఇంటి పెద్దకొడుకుగా సేవ చేస్తా అని మూడు సార్లు గెలిపిస్తే సత్తుపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశాను ,సత్తుపల్లి మున్సిపాలిటీని రాష్ట్రానికి ఆదర్శంగా తీర్చి దిద్దాను అని పట్టణంలో సీసీ రోడ్లు,డబుల్ ,ఫోర్ లైన్ బీటీ రోడ్లు అన్నింటిని ఏర్పాటు చేయడం జరిగింది అని తెలంగాణ రాకముందు సత్తుపల్లి ఎలా ఉంది.ఇప్పుడు ఎలా ఉంది అని అందరూ ఆలోచించుకోవాలి .తాపీ పని కార్మికులకు అన్ని విధాలుగా అండగా ఉన్న ప్రభుత్వం బీఆర్ఎస్ మాత్రమేననికాంగ్రెస్ అంటే కరెంటు కష్టాలు సాగునీటి సమస్యలు రైతన్నల ఆత్మహత్యలు ఉండేవి ఉన్న రెండొందల పింఛన్ ను బీఆర్ఎస్ ప్రభుత్వం రెండు వేలు చేసింది.మళ్లీ అధికారంలోకి వస్తే దాన్ని ఐదు వేలు చేస్తాం అని కాంగ్రెస్ పాలనలో కళ్యాణ లక్ష్మీ లేదు..మిషన్ కాకతీయ లేదు.మిషన్ భగీరథ లేదు.కేసీఆర్ కిట్లు లేవు అని తెలంగాణ వచ్చాక సత్తుపల్లి పట్టణంలో వంద పడకల ఆసుపత్రి ,వీఎంబంజర్ ,కల్లూరు,వేంసూరు లో యాభై పడకల ఆసుపత్రిని నిర్మించుకుంటున్నాము మూడోసారి కేసీఆర్ సీఎం కావడం ఖాయం.మళ్లీ అధికారంలోకి వచ్చాక ప్రతి ఇంటికి కేసీఆర్ బీమా ఇస్తాం రైతుబంధును పదహారు వేలకు పెంచుతాం మహిళలకు మూడు వేల రూపాయలు ఇస్తాం అన్నారు.ఎన్నికలప్పుడు వచ్చేవాళ్లను నమ్మకండి మీముందు మీ మధ్యలో ఉంటూ అభివృద్ధి చేసిన నా గుర్తు కారు గుర్తుకు ఓటేసి గెలిపించండి.గెలిచాక మీకు ఎమ్మెల్యేగా కాదు మీ ఇంటి పెద్దకొడుకుగా రాబోవు ఐదేండ్లు మీకోసం పని చేస్తా అని సండ్ర వెంకట వీరయ్య అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసంపుడి మహేష్, కొత్తూరు ఉమా మహేశ్వరరావు, వాసు, రఫీ అనిల్ కుమార్, చాంద్ పాషా అంకం రాజు వీరితో పాటు స్థానిక తాపీ సంఘం నాయకులు తదితరుల పలుగున్నారు .

# నిరు పేదల జీవితాల్లో వెలుగుకు కాంగ్రెస్ గ్యారంటీలు

**-సింగరేణిలో మాళోత్ రాందాస్‌కు ఘన స్వాగతం**





**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి నవంబర్ 19)నిరు పేదల జీవితాల్లో వెలుగు నింపటానికి కాంగ్రెస్ 6 గ్యారంటీలను తీసుకవచ్చిందని వైరా నియోజవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మాలోత్ రాందాస్‌నాయక్ అన్నారు. ఆదివారం కారేపల్లి మండలం పాటిమీదిగుంపు, బాజుమల్లాయిగూడెం, చీమలపాడు,రేలకాయలపల్లి, చింతలతండా,మొట్లగూడెం, టేకుల గూడెం,తొడితలగూడెం పంచాయతీ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. పాటిమీదిగుంపులో రాందాస్‌నాయక్ ఘన స్వాగతం లభించింది. మహిళలు నృత్యాలు చేస్తూ పూల జల్లులు, మంగళహారతులతో స్వాగతం పలికారు.ఈసందర్భంగామాలోత్ రాందాస్‌నాయక్ మాట్లాడుతూ పదేండ్లు బీఆర్ఎస్ ప్రభుత్వ తీరుతో పేదలు అవస్థలు పడ్డారని విమర్శించారు. పేదలు అవస్థలు తీరే రోజు వచ్చిందని,ప్రభుత్వ పథకాలలో పక్షపాతం చూపిన ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని కోరారు.బీఆర్ఎస్ ప్రభుత్వ పథకాలు పేదలకు దక్కలేదని ఉన్నవాళు ,,పైరవీకారులకు, దబ్బులు ముట్టచెప్పిన వారికి మాత్రమే పథకాలు అందాయని ఆరోపించారు.నిత్యం మీతో ఉన్నావాడని,మీ సాధకబాధలు తెలిసిన నాకు ఓటు వేసి గెలిపించాలని వేడుకున్నారు. ఈకార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు దుగ్గినేని శ్రీనివాసరావు,సర్పంచ్ బానోత్ సక్రాం,టీపీసీసీ మహిళ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల,మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాశ్,జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు,గుగులోత్ శ్రీను, మల్లెల నాగేశ్వరరావు,మేదరి వీరప్రతాప్(టోనీ),పాటి నర్సయ్య,నాగవేణి తదితరులు పాల్గొన్నారు.

# మా మద్ధతు సండ్రకే సింగరేణి ఉద్యోగులు



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఈ నెలలో జరగనున్న ఎన్నికలలో మా పూర్తి మద్దతు సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్యకేనని ప్రకటించారు సింగరేణి ఉద్యోగులు. ఆదివారం జరిగిన కార్యక్రమంలో సింగరేణి ఉద్యోగులు కలిసి మద్దతు ప్రకటించారు.తెలంగాణ రాష్ట్రం వచ్చినాకే సింగరేణి కార్మికులు,ఉద్యోగులు,సిబ్బంది జీవితాల్లో వెలుగులు వచ్చాయని.ఉమ్మడి రాష్ట్రంలో సింగరేణిలో తెలంగాణ ప్రాంతానికి అన్యాయం జరిగిందని, తెలంగాణ వచ్చాక ప్రతి ఒక్క సింగరేణి ఉద్యోగి, కార్మికుడు,సిబ్బందికి న్యాయం జరిగిందన్నారు.సింగరేణి లాభాలను ఉద్యోగులకు ,సిబ్బంది,కార్మికులకు ఇవ్వడం చరిత్ర అని.ఇంతటి కార్యక్రమాలను అమలు చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ కి మద్దతుగా, సత్తుపల్లి నుండి బరిలోకి దిగుతున్న సండ్ర వెంకట వీరయ్యకి ఓట్లేసి నాలుగోసారి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపిస్తామన్నారు. గతంలో ఎమ్మెల్యేలను కలవాలంటే అపాయింట్మెంట్ తీసుకోని వెళ్లాలని,..ఇప్పుడా పరిస్థితి లేదన్నారు.